ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 26, జూన్ 2026 16 పేజీలు

# తహసీల్దార్ కార్యాలయాలు అక్రమాల.. మయం!







ఖమ్మం
బ్యూరో,ప్రభాతవార్త:
ఖమ్మం జిల్లాలోని పలు తహసీల్దార్ కార్యాలయాల పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ సమస్యలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, వారసత్వ మార్పులు, భూ రికార్డుల సవరణలు, ధరణి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో పాటు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన కార్యాలయాలు అవినీతి ఆరోపణలకు కేంద్రబిందువులుగా మారాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.చిన్న చిన్న పనుల కోసం ప్రజలు నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

## రెవెన్యూ శాఖలో అవినీతి ఆరోపణలు..

## ఫైల్లు కదలాలంటే చేతులు తడపాల్సిందేనా?



2వ పేజీలో...



2వ పేజీలో...

### యాతాలకుంట టన్నెల్ ఆగస్టు మొదటి వారానికి

# పనులు పూర్తి చేయాలి

**ఈ వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి**

**యాతాలకుంట టన్నెల్ పనుల పురోగతిని పరిశీలించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు**

సత్తుపల్లి జూన్ 25 ప్రభాతవార్త
సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలక భాగమైన యాతాల కుంట టన్నెల్ నిర్మాణం, లైనింగ్ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసి గోదావరి జలాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని

### అధికారులు సమన్వయంతో

# కృషి చేయాలి

**అభివృద్ధికి నాణ్యమైన ప్రణాళికలు రూపొందించాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, జూన్ 25
ప్రభాతవార్త
గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు, మౌలిక సదుపాయాలు, స్థానిక సమస్యలను గుర్తించి నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని, గ్రామాల సమ గ్రాభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్



2వ పేజీలో...



2వ పేజీలో...

### దేశంలో పామాయిల్ సాగులో రాష్ట్రం

# ప్రథమ స్థానం

**రక్తాలు పారే చింతకాని లో పంటలతో కళకళలాడుతుంది**

**కేంద్ర సహకరించకపోవడంతో ఎరువులు కొరత ఏర్పడుతుంది**

**ఈ సీజన్లో 10 లక్షల టన్నులు మొక్కజొన్నలో కొనుగోలు చేసి నిల్వ ఉంచాం**

**ప్రతి జిల్లాకు లక్ష ఎకరాలు పామాయిల్ సాగే లక్ష్యం**

**28 నుంచి 30 వరకు 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం**

**సీఎం సభను జయప్రదం చేసేందుకు తరలి రావాలి**

చింతకాని ప్రభాతవార్త జూన్ 25
దేశంలోనే పామాయిల్ సాగులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని... తాను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు చింతకాని ప్రాంతం మొత్తం రక్తపాతంతో గ్రామాల్లో రక్తం పారేదని ప్రస్తుతం పంటలతో కళకళలాడుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు మండల పరిధిలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం వలన

# సీతారామ పూర్తిచేస్తారా? లేదా..?




2 లో..

**సీఎం రేవంత్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్..**

**8 నెలలైనా సామినేని హత్యకేసు తేల్చలే..!..**

**రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి**

**ఏమి చేశారని రైతు, ప్రజా ఆశీర్వాదం..**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

# తహసీల్దార్ కార్యాలయాలు అక్రమాల మయం!

## మొదటి పేజీ తరువాయి..

పట్టాదారు పాస్‌పుస్తకాల మార్పు, వారసత్వ నమోదు, భూ రికార్డుల సవరణ, భూముల సర్వే వంటి పనులు సకాలంలో జరగకపో వడంతో రైతులు, సామాన్యులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. సంబంధిత ఫైళ్లు కార్యాలయాల్లోనే పేరుకుపోతుండగా, వాటి పరిష్కారానికి స్పష్టమైన గడువు లేకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...

**'చేతులు తడపకపోతే ఫైలు కదలదు' అనే విమర్శలు..**

రెవెన్యూ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా మధ్యవర్తుల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు బాధితులు వాపోతున్నారు. అధికారిక రుసుములు కాకుండా అదనపు చెల్లింపులు చేస్తేనే పనులు వేగంగా పూర్తవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫైళ్లు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి, తర్వాత మధ్యవర్తుల ద్వారా వ్యవహారాలు నడిపిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో భూ రికార్డుల్లో తప్పులు, సర్వే నంబర్ల మార్పులు, వారసుల పేర్లు నమోదు కాకపోవడం, ఒకరి భూమి మరొకరి పేరుపై నమోదవడం వంటి సమస్యలు తీవ్ర వివాదాలకు దారి తీస్తున్నాయి. ఈ అంశాలపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ఆశించినస్థాయిలో స్పందన లేదని బాధితులు చెబుతున్నారు.

**భూ మాఫియాకు అండగా వ్యవహరిస్తున్నారా?..**

ఖమ్మం పరిసర ప్రాంతాల్లో భూముల విలువలు పెరగడంతో భూ అక్రమాలు కూడా పెరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు దళారులు, భూ వ్యాపారులు రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై ప్రభుత్వ, వివాదాస్పద భూములపై కన్నేశారనే ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు, తప్పుడు ధృవపత్రాల ఆధారంగా రికార్డుల్లో మార్పులు జరిగాయంటూ పలువురు ఫిర్యాదులు చేశారు.పంట రుణాలు, రైతు బీమా, ప్రభుత్వ పథకాల కోసం భూ రికార్డులు సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉంది. కానీ రికార్డుల్లో పొరపాట్ల కారణంగా అనేక మంది రైతులు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతు న్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. చిన్న సమస్య పరిష్కారం కోసం కూడా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని వారు వాపోతున్నారు. రెవెన్యూ శాఖ పనితీరుపై మాజీ ప్రజాప్రతి నిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పుతహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న అక్రమాలు, పెండింగ్ దరఖాస్తులు, భూ రికార్డుల మార్పులపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతు న్నారు. అవినీతి ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నారు. మధ్యవర్తుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాసేవా కేంద్రాలుగా మారాల్సిన రెవెన్యూ కార్యాలయాలు, అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు స్పందించి వ్యవస్థలో మార్పులు తీసుకురాకపోతే ప్రజల విశ్వాసం మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు...

# దేశంలో పామాయిల్ సాగులో రాష్ట్రం ప్రథమ స్థానం

## మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రంలోఎరువుల కొరత ఏర్పడు తుందన్నారు ఈ ఏడాదికి కావలసిన రాష్ట్రానికి పది లక్షల టన్నుల యూరియా కేవలం నాలుగు లక్షల టన్నులు మాత్రమే పంపించిందన్నారు కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై సవితి తల్లి ప్రేమ చూపించడం వల్ల రాష్ట్రంలో రైతన్నలకి యూరియా కొరత ఏర్పడీ ఇబ్బందులు గురికావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు రైతన్నలు దానిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు పామ్ ఆయిల్ సాగులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాకి లక్ష ఎకరాలు పామాయిల్ సాగే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు మన రాష్ట్రంలో కూరగాయలు ,పప్పు దినుసులు, ఆయిల్ సాగు తక్కువగా ఉండటంతో దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ఏడు రకాల వరి వంగడాలను అందించడం జరుగుతుందన్నారు రైతన్న లు శాస్త్రీయ పద్ధతిలోనే సాగు చేసుకుంటే అధిక ఫలసాదాయం తక్కువ పెట్టుబడితో వస్తుందని ఆయన పేర్కొన్నారు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు రైతన్నలకు 150 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంలో వేలాది సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ కార్యకర్తలు కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు రైతన్నల ఆశీర్వాద సభను జయప్రదం చేసి రాష్ట్రంలోనే జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలపాలని సూచించారు అనంతరం సీఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కలెక్టర్ టీఎస్ దినకర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు , సుడా చైర్మన్ పువ్వల దుర్గాప్రసాద్ ,సిపి అడిషనల్ కలెక్టర్ , ఆ పార్టీ మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, ఏఎంసీ మత్కేపల్లి చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, కూరపాటి కిషోర్,ఆయాశాఖ అధికారులు పాల్గొన్నారు

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

అంకిత్ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యచందన, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి నాగలక్ష్మి, డి ఆర్ ఓ పద్మావతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేట ర్లకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడు తూ... గ్రామస్థాయిలో ప్రజా అవసరాలు, ప్రజా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతమైన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యతనిస్తూ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పథకాల సమర్ధ అమలు, పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలు ఉత్తమ పనితీరు కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విద్యచందన, పంచాయతీ కార్యదర్శి ఎం. సాయి, ఎంపీడీఓ సంకీర్త్, ఎంపీఓ వీరారెడ్డి, ఎంపీఓ సంధ్య శిక్షకులుగా పాల్గొని వివిధ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత జిల్లా అధికారులు, కొత్తగూడెం, భద్రాచలం డివిజన్ల డీఎల్‌పీఓలు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాతాలకుంట టన్నెల్ ఆగస్టు మొదటి వారానికి పనులు పూర్తి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం సత్తుపల్లి మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సందర్శించారు. టన్నెల్ లోపలికి నడుచుకుంటూ వెళ్లి పనుల పురోగతి, లైనింగ్ నిర్మాణం,భద్రతాప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పనుల వేగంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ పూర్తి కావడం ద్వారా సత్తుపల్లి ట్రంక్ కాలువకు గోదావరి జలాలు చేరి సత్తుపల్లి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందేఅవకాశం



కలుగుతుందని తెలిపారు. టన్నెల్ పూర్తయిన వెంటనే రుద్రాక్షపల్లి, బేతుపల్లి ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ ప్రధాన కాలువకు నీటి సరఫరా సులభతరం అవుతుందని తెలిపారు.యాతాలకుంట టన్నెల్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనంగా సుమారు లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీంతో రైతులు పంటలు సాగు చేసేఅవకాశంకలుగుతుందని, వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. టన్నెల్ నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, మరింత వేగంపెంచి మిగిలిన లైనింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రెండు వైపులా అదనపు యంత్రాలు, సిబ్బందిని వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.పనుల అమలులో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు దాటకుండా పనులు పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికే గోదావరి జలాలు బేతుపల్లి చెరువు, సత్తుపల్లి ఆయకట్టు ప్రాంతాలకు చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూపనులను మరింత వేగవంతం చేసి ఆగస్టు లోపల పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.టన్నెల్ నిర్మాణ సమయంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనుల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ టన్నెల్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరిక్షిత్ మెహ్రా, చీఫ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. కృష్ణ, ఇంజినీరింగ్ సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ పూర్తిచేస్తారా? లేదా?..

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు. నిధులను వరదలా పారించి ప్రాజెక్టును 2026 పంద్రాగస్టు లోగా అందుబాటులోకి తీసుకొస్తామని 2024 వైరా సభ, సీతారామ పంప్ హౌస్ ల ప్రారంభం సందర్భంగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కారన్నారు. ఈనెల 30న చింతకాని మండలంలో నిర్వహించే రైతు, ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సీఎం సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తారో లేదో? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దుమ్ముగూడెం (సీతారామ) ప్రాజెక్టు సిద్ధించిందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంతో పాటు తానూ ఈ ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు.+ నెలన్నర రోజుల్లో సీతారామఖి పూర్తి చేయగలరా?కాంగ్రెస్ ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ప్రభుత్వం జిల్లాను నిరాదరణకు గురిచేస్తోందని పోతినేని అన్నారు. 2026 పంద్రాగస్టు లోగా సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తామని స్వయంగా సీఎం పెట్టిన గడువు నెలన్నర రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. రూ.18వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10వేల కోట్లతో ప్రాజెక్టు రెండేండ్లలో పూర్తవుతుందని 2024లో సీఎం చెప్పిన మాటను వీడియో రూపంలో ప్రదర్శించారు. సీఎం పెట్టిన 2026 పంద్రాగస్టు గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉంది... చేయగలరా? అని ప్రశ్నించారు. రూ.18వేల కోట్ల అంచనాలు రూ.19వేల కోట్లకు చేరాయన్నారు. సీఎం హామీ ఇచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, రెండింటిలో కలిపి రూ.600 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముగ్గురు మంత్రులు తలా ఒక కాల్వ చొప్పున తవ్వుకుంటున్నారని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మున్నేరు టూ పాలేరు లింక్ కెనాల్, తుమ్మల రాజీవ్, భట్టి జవహర్ కెనాల్స్ తవ్వుకుంటున్నారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కాల్వలు తవ్వుకుంటే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 2016 ఫిబ్రవరిలో కేసీఆర్ రోళ్లపాడు వద్ద ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 2003లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం 2,600 కి.మీ పాదయాత్ర చేశారని తెలిపారు. 2012లో తాను జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకూ వెయ్యి మంది రైతులతో తాను పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కృష్ణా గోదావరి అనుసంధానం కోసం ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు విషయంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మంత్రులు కెనాల్స్ తీస్తూపోతే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 124 కి.మీ పొడవున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 104 కి.మీ పూర్తయ్యాయని చెప్పారు. 104 కి. మీ వద్ద జూలూరుపాడు, దమ్మాయిగూడెం టన్నెల్స్ పూర్తి చేస్తే గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ లో కలుస్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తారా? లేదా? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ఓ ప్రాజెక్టు పూర్తి చేశారా? ఓ పరిశ్రమ, ఓ యూనివర్శిటీ స్థాపించారా? అని నిలదీశారు. ఏమి చేశారని రైతులు, ప్రజలు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా వేసిన పంటల్లో 30శాతం విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నీళ్లు రాకపోతే ఏంటి పరిస్థితి? అని సీఎంను ప్రశ్నించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.22వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తే దీనిలో కేవలం రూ.360 కోట్లు సీతారామకు కేటాయించటం సిగ్గు చేటన్నారు. 2026 ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పోతినేని తెలిపారు. కానీ 2024, 2025 రబీ రైతుభరోసా నిధులు ఇస్తారో... లేదో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేయడానికి ఇచ్చే రైతుభరోసా నిధులను సంవత్సరాల కొద్దీ పెండింగ్ పెట్టడాన్ని తప్పుబట్టారు. శాంతిభద్రతల క్షీణరాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని పోతినేని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హత్యకు పాల్పడిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని రామారావు భార్య చెబుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ హత్య విషయమై తేల్చాలని మండల కేంద్రం మొదలు శాసనసభ దాకా దీనిని తీసుకెళ్లామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని ఈ విషయమై కలిసిన సందర్భాలను వివరించారు. రామారావు హత్య జరిగిన చింతకాని మండలంలోని సభకే సీఎం హాజరవుతున్న నేపథ్యంలో ఈ సభా వేదికపై నుంచే దీనికి సమాధానం చెప్పాలని కోరారు. హత్య, దొంతనం, రేప్ ఏది జరిగినా హెంశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం పట్టించుకోరా? అని ప్రశ్నించారు.విద్యారంగానికి చేసిందేంటి?ఖమ్మం జిల్లా విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేంటని సుదర్శన్ నిలదీశారు. ఓ యూనివర్శిటీ నిర్మించారా? అని అడిగారు. ఖమ్మం జిల్లాలో 21 ఎంఈవో పోస్టులుంటే 19, డైట్ కళాశాలలో 13కు 13 పోస్టులు రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆలోచన మంచిదే అయినా ఆచరణ ఏదన్నారు. బ్రేక్ ఫాస్ట్ అమలవుతుందా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా ఆచరణయోగ్యమైన దిశగా చర్యలు ఉండాలన్నారు. జిల్లా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులను హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ముచ్చర్ల సర్పంచ్ లూసీ

**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ నూతన వధూవరులను గురువారం ఆశీర్వదించారు.పింజ రమడుగు తండాకు



చెందిన కేలోత్ కిషన్ జానకి కుమార్తె కరుణశ్రీ గణేష్ నాయ క్,గరిడేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోడ రాంజీ నాయక్ నిర్మల కుమార్తె రజిత సునీల్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆమెఆశీర్వదించడం జరిగింది.అదే విధంగా మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబ రావు,బిఆర్ఎస్ పార్టీ ముచ్చర్ల గ్రామ అధ్యక్షులు తూంబాబు,శతకోటి హనుమంతరావులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కేజీబీవీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం లోని పాత లింగాల కేజీబీవీ పాఠశాలలో 6 నుంచి 10వ తరగ తి విద్యార్థులకు రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువా రం పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దు ప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిన్నెర సుజాత నాగయ్య,మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,ఉప సర్పంచ్ గోపి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రహదారి పనులు ప్రారంభించిన సర్పంచ్

## ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీలో అభివృద్ధి పనులు

## గ్రామ సర్పంచి దండు ప్రవీణ్ ప్రవీణ్

**కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త**

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో అ ప్పాయి గూడెం పంచాయతీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. 20,లక్షల వ్యయంతో రైతు వేదిక వద్ద వరకు ఏర్పాటు చేయనున్న సీసీ రహదారి పనులను గురువారం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ బిల్డింగ్, పదిమంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బి కే తండా గ్రామం నందు సీసీ రోడ్లు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.తూలిస్య తండా గ్రామం లో రెండు రోడ్స్ ఒక బోరు మంజూరయ్యాయని అన్నారు. పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరులు సపావట్ నాగులు నాయక్ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, తోపాటు రావోజీ తండా సర్పంచ్ బాలు నాయక్ గ అప్పాయిగూడెం పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ఏపీవోతదితరులు పాల్గొన్నారు



# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేపై కారు దగ్ధం....

## కార్లో నుంచి సురక్షితంగా బయటపడ్డ ఏడుగురు యువకులు...

**సత్తుపల్లి జూన్ 25 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా వేంసూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పై గురువారం కారు దగ్ధం ఆయన సంఘటన జరిగింది. హైదరాబాద్ నుంచి ఏడుగురు



యువకులు కారులో ఎర్రవరం వెళ్తుండగా ఫ్రంట్ టైర్ పేలి అదుపుతప్పి రోడ్డు పక్కన రైలింగ్ ను ఢీకొట్టిన కారు మంటలు వ్యాపించడంతోఅప్రమత్తమైన యువకులు స్వల్ప గాయాలతో బయటపడిన యువకులు. కారు అతి స్పీడ్ గా వెళ్తూ ఉండటంతో ఫ్రంట్ టైర్ పేలటంతో అదుపుతప్పి రైలింగ్ను కారు ఢీకొనటంతోవెంటనే మంటలు సెల రేగటంతో కారు దగ్ధమైంది.ఈ ప్రమాదం జరగటంతో కారులో ఉన్న యువకులు ఏడుగురు అప్రమత్తం అవ్వడంతో స్వల్ప గాయాలతో ప్రాణహాని జరగకుండా బయటపడ్డారు.

# ట్రాక్టర్ బోల్తా.. యువకుడు మృతి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని బైరాగులపాడు గ్రామానికి చెందిన అంగిరేకుల రిషికేష్ (28) అనే యువకుడు గురువారం సాయంత్రం జరిగిన



ట్రాక్టర్ బోల్తా కొట్టిన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు మృతుడు రిషికేశ్ బైరాగులపాడు గ్రామ సమీపంలో ట్రాక్టర్ తో పొలం దున్నే క్రమంలో పొలం నుండి ప్రధాన రహదారి పైకి ట్రాక్టర్ ను ఎక్కించే క్రమంలో ట్రాక్టర్ బోల్తా కొట్టింది దీంతో ట్రాక్టర్ కింద పడిపోయిన రిషికేష్ కు తీవ్ర గాయాలయ్యాయి సమీపంలో ఉన్నవారు గాయాల పాలైన క్షతగాత్రున్ని చికిత్సల నిమిత్తం భద్రాచలం తరలిస్తుండగా మృతి చెందాడు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు విచారణ చేపట్టారు

**వివాహం జరిగి కొద్ది నెలల లోపే..**

.బైరాగులపాడు గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తా కొట్టిన ప్రమాదంలో మృతి చెందిన రిషికేష్ కు గత మూడు నెలల క్రితం వివాహం జరిగింది అనుకోని ప్రమాదంలో మృత్యువాత పడిన ఆ యువకుని కుటుంబంతో పాటు బైరాగులపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# అక్రమంగా రవాణా చేస్తున్న పశువులు పట్టివేత

## నిందితులపై కేసు నమోదు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వారిని పశువులను దుమ్ముగూడెం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు దుమ్ముగూడెం ఎస్ఐ శ్యాంప్రసాద్ తన సిబ్బందితో కలిసి గురువారం ములకపాడు గ్రామం వద్ద వాహన తనిఖీలు చేపట్టారు చర్ల నుండి భద్రాచలం వైపు 37 పశువులను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు పట్టుకున్న పశువులను నిందితులను దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు ఆరుగురిని అదుపులోకి తీసుకోగా ఇద్దరు పరారయ్యారు అక్రమంగా తరలిస్తున్న పశువుల్లోని ఒక పశువు మృతి చెందింది దీనిపై సీఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# వివాహ వేడుకకు హాజరైన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ స భ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి గురువా రం నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.గరిడేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయ కులు,మాజీ సర్పంచ్ బోడా రాంజీ కుమా ర్తె వివాహ వేడుకకు హాజరై నూతన వ ధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకు లు,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు






# ద్విచక్ర వాహనం పై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :**



అనారోగ్యంతో హస్పిటల్ కు వెళ్లి వైద్యులకు చూపించుకుని ఓ వ్యక్తి ఇంటికి తిరిగి వస్తుండుగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండాకు చెందిన భూక్యా రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో గురువారం చూపించుకునేందుకు వచ్చాడు. వైద్య పరీక్షల అనంతరం సదరు వ్యక్తి ద్విచక్ర వాహనం పై తిరిగి ఇంటికి వెళ్తుండుగా మార్గమధ్యలో నాచేపల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం చైన్ తెగింది. దీంతో రోడ్డు పై పడటం వలన తీవ్ర గాయాలైయ్యాయి. గాయపడిన ఆ వ్యక్తి ఇంటికి వెళ్లకుండానే తిరిగి హస్పిటల్ కు వెళ్లి వైద్యం చేయించుకున్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేపై రోడ్డు ప్రమాదంక్లీనర్ మృతి

**పెనుబల్లి, జూన్ 25, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గ్రీన్ ఫీల్ హైవేపై గురువారం గుర్తు తెలియని



వాహనం ఢీకొని క్లీనర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు నుండి మహారాష్ట్రకు వెళుతున్న లారీ మరమ్మతు వచ్చి హై వే నిలిపి మరమ్మట్లు చేస్తున్న క్లీనర్ పులిచంద్ అదేవర్ (45) ను అదే రహదారిపై వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో తీవ్ర గాయాలయ్యాయి 108 లో పెనుబల్లి ఏరియా వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్థసారదిపురంలో చోరీబంగారం, నగదు అపహరణం

**పెనుబల్లి, జూన్ 25, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పార్థసారథి పురంలో చోరీ జరిగి నగదు, బంగారం అపహరణకు గురైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం వివరాల్లోకెళ్తే... మండల పరిధిలోని పార్థసారథి పురంలో బుధవారం రాత్రి గుంజ రాఘవులు అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చొరబడి 32 గ్రాముల బంగారం, 50 వేల నగదు, ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు అపహరణకు గురైనట్లు వీయం బంజర పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. బాధితులు తమ పాత ఇంటిని మరమ్మత్తులు చేస్తూ పక్కనే ఉన్న స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని నివాసం ఉంటున్నారు. అక్కడే తమ సామాన్లను భద్రపరిచారు. ఇంటి వెనక వైపు నుండి దొంగలు చుచుకొని వచ్చి బీరువాలో ఉన్న నగదును, బంగారాన్ని ఎత్తుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీఎమ్ బంజర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మత్తుకు దూరం... ప్రగతికి మార్గం

**- భద్రాచలంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు**

**- యువత అప్రమత్తంగా ఉండాలి**

**- డి.ఎస్.పి అరుణ్ కుమార్, సిఐ నాగరాజు, పలువురు వైద్యులు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**





యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని భద్రాచలం పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భద్రాచలం యువజన శిక్షణ కేంద్రం ( వైటీసీ) లో భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఒక భారీ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ( డీఎస్పీ) అరుణ్ కుమార్, సిఐ నాగరాజు,ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ.. మత్తుపదార్థాల వినియోగం వల్ల కేవలం ఒక వ్యక్తి జీవితమే కాకుండా, వారి కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తు సైతం ఏ విధంగా నాశనమవుతుందో గణాంకాలతో వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు నో (నో టూ డ్రగ్స్ ) చెప్పడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. సమాజంలో డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్స్ (విక్రేతలు) లేదా వాడుతున్న వారి గురించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, ఈ మహమ్మారి నిర్మూలనకు ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారందరితో డ్రగ్స్ వ్యతిరేక పోరాట ప్రతిజ్ఞ చేయించారు.

**- ఆలోచింపజేసిన బాధితుడి అనుభవాలు...**

ఈ సదస్సులో ఒకప్పుడు డ్రగ్స్ బారిన పడి, ఆ తర్వాత వ్యసన విముక్తి కేంద్రం సహాయంతో కోలుకున్న ఒక వ్యక్తి తన జీవిత అనుభవాలను పంచుకున్నారు. మత్తు వల్ల తాను కోల్పోయిన జీవితాన్ని, వ్యసనం నుండి బయటపడిన తర్వాత దక్కిన సానుకూల మార్పులను ఆయన వివరించిన తీరు అక్కడి యువతను ఎంతగానో ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, డీఅడిక్షన్ కేంద్రం ప్రతినిధులు, పోలీసు సిబ్బందితో పాటు దాదాపు 120 మంది స్థానిక యువతీ యువకులు, శిక్షణార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో ప్రారంభమైన ఎస్ఐఆర్ సర్వే

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో





చేపట్టిన ఎస్ ఐ ఆర్ సర్వే దుమ్ముగూడెం మండలంలో గురువారం ప్రారంభమైంది మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో అధికారులు బిఎల్వోలు సర్వే ను చేపట్టారు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను ప్రజలకు అందిస్తున్నారు సర్వే ప్రక్రియను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ లక్ష్మీనగరం గ్రామంలో పరిశీలించారు అలాగే సర్వేలో బిఎల్ఎలు పాల్గొని సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు ఎస్ ఐ ఆర్ సర్వే జూన్ 25 నుండి జూలై 24 వ తేదీ వరకు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో గిరిధావర్లు కల్లూరు వెంకటేశ్వర్లు నరసింహారావు పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్థానికంగా నివాసముండే వారి లెక్క తేల్చేందుకే ఎస్ఐఆర్

**- మండలంలో ప్రారంభమైన ఎస్.ఐ.ఆర్ సర్వే**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే గురువారం నుంచి ప్రారంభమైంది. నెలరోజుల పాటు సాగే ఈ సర్వేలో స్థానికంగా నివాసముండే వారి వివరాలు మాత్రమే ఓటర్ లిస్టులో నమోదు అవుతుందని స్థానికంగా లేనివారి ఓట్లను తొలగించడమే ఈ ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియ అని అధికారులు తెలిపారు. గ్రామంలో స్థానికంగా ఉన్న ఓటర్ల సంఖ్య కంటే అధికంగా ఉండడంతో ఈ సర్వే చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. బూర్గం పహాడ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, వార్డుల్లో బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ వివరాల సేకరణ చేస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించినవారు, షిఫ్ట్ అయిన వారి పేర్ల తొలగింపు, తప్పులు దిద్దుబాటు



వంటి పనులు ఈ సర్వేలో భాగంగా చేపడతారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి. బీఎల్ఓలు అడిగిన డాక్యుమెంట్లు ఆధార్, ఫారం6, ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఎవరి పేరు వదిలిపోకుండా చూసుకుందాం" అని సూచించారు. సర్వేలో భాగంగా ఇంటి వద్దే ఫారం స్వీకరిస్తారు. అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వవద్దని, అసలు నివాసితులు మాత్రమే ఓటు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సర్వే ద్వారా ఓటరు జాబితా పరిశుభ్రంగా, తప్పులు లేకుండా తయారవుతుందని అధికారులు తెలిపారు.

# జీఎం కార్యాలయం ఎదుట అధికారుల నిరసన

**రుద్రంపూర్, జూన్ 25 ప్రభాతవార్త:**

బొగ్గు గనుల అధికారుల సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి జీఎం కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులు చేతబట్టి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధికారుల శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని, అధికారుల గౌరవం కాపాడాలని, సింగరేణి భవిష్యత్తును బలోపేతం చేయాలని నినాదాలు చేశారు. సింగరేణిలో కోల్ ఇండియా తరహాలోనే పే అప్ గ్రెడేషన్ చేయాలని, 2017 వేతన సవరణ నష్టాన్ని సరిచేస్తూ పే అప్ గ్రెడేషన్ తోపాటు తమ వేతనాల్లో భాగమైన 2022,2023 పర్ఫామెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పిని)పెండింగ్ బకాయిలను



వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా పదోన్నతులు, బదిలీలు పోస్టింగ్ ల పాలసీని అమలు చేయాలన్నారు. సింగరేణి భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తున్న తమ పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు తమ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# రైతుల కోసం ప్రారంభమైన భూ వరాహ యాగం

**- పాల్గొన్న ఎమ్మెల్యే డా. తెల్లం, సర్పంచ్ పూనెం కృష్ణ**

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలనే సంకల్పంతో భద్రాచలంలో మూడు రోజుల భూ వరాహ యాగం. ఘనంగా ప్రారంభమైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సమీపంలోని కల్పవృక్ష నరసింహస్వామి ఆలయంలో ప్రముఖ జ్యోతిష్యులు, నృసింహ ఉపాసకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ యాగానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల శ్రేయస్సు, ప్రకృతి అనుగ్రహం, రాష్ట్ర ప్రజల సుభిక్షత కోసం వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగ నిర్వాహకులు డాక్టర్ చైతన్య స్వామి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే భూ వరాహ యాగాన్ని తలపెట్టినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు సాగే ఈ యాగంలో ప్రతిరోజూ రైతుల శ్రేయస్సు కోరి ప్రత్యేక పూజలు, హోమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పల్స్ పోలియో కార్యక్రమం పై సిబ్బందికి సూచనలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** ఈనెల 28వ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి వైద్య సిబ్బందికి తగు సూచనలను చేశారు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ పై బూత్ కోఆర్డినేటర్స్ రూట్ సూపర్వైజర్స్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో గురువారం పీహెచ్సీలో సమావేశం నిర్వహించారు సమావేశం లో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు బూతుల నిర్వహణ సిబ్బంది నియామకం వాక్సిన్ నిర్వహణ ట్రాన్సిట్ బూత్ ల నిర్వహణ మొబైల్ బృందాలు రవాణా రెండవ రోజు ఇంటిటీ సందర్శన కార్యక్రమాలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు అలాగే వలస కార్మికుల పిల్లలు ఇటుకబట్టీల వద్ద పనిచేసే పిల్లలు వలస గోత్తికొయ పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అలాగే బూత్ లకి రాని పిల్లలను గుర్తుంచి వారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి సూచించారు పోలియో రహిత భారత దేశ లక్ష్యాన్ని కొనసాగించేయందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ప్రారంభమైన ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమం

### - ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్



**చంద్రుగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ - ఎస్ఐఆర్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. దీనిలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓస్) ప్రతి ఇంటికీ తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలో ఉన్న 27 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూన్ 25 నుండి జులై 24 వరకు ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) లు ఇళ్లకు వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, తమ నుంచి సమాచారం సేకరిస్తారన్నారు. ఇందులో ముఖ్యంగా ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా మార్పులు/చేర్పులు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అలాగే ఓటర్లు తమ ఫారాలను తమ సెల్ ఫోన్ ద్వారా (ఈసీఐ ఓటర్స్ పోర్టల్స్) లేదా ఈసీఐ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చు అన్నారు. ఈ ప్రత్యేక సర్వేలో బిఎల్వోలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏ లు కూడా పాల్గొన్నారు.

## ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి...

### - కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదుట ఆందోళన




**కొత్తగూడెం, జూన్ 25 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి సంస్థకు చెందిన జూనియర్ మైనింగ్ ఇంజినీరింగ్ ట్రైనీ (జేఎంఈటి) 2016, 2017 బ్యాచ్ ఉద్యోగులు తమ పలు డిమాండ్ల సాధన కోసం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం (హెడ్ ఆఫీస్) ఎదుట మహా ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని సంస్థ యాజమాన్యానికి తమ సమస్యలను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు మాట్లాడుతూ, సీనియర్ మైనింగ్ సర్దార్లు, ఓవర్‌మెన్‌లుగా విధులు నిర్వహిస్తున్న తమ బ్యాచ్‌కు చెందిన ఉద్యోగులకు పదోన్నతుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఉద్యోగికి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు మాట్లాడుతూ... సీనియర్ మైనింగ్ సర్దార్లు మరియు ఓవర్‌మెన్‌లుగా విధులు నిర్వహిస్తున్న తమ బ్యాచ్‌కు చెందిన ఉద్యోగులకు పదోన్నతుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఉద్యోగికి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సంత అభివృద్ధికి గ్రావెల్ పోయించాలి

### - పినపాక ఎమ్మెల్యే పాయంకు వినతి



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రోడ్డులో ఏర్పాటు చేయనున్న సంత (అంగడి) పరిసర ప్రాంతాల్లో గ్రావెల్ మట్టిని పోయించాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు స్థానిక ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. సంత ప్రాంతంలో ప్రజలు, వ్యాపారులు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించేందుకు గ్రావెల్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాదాడి రాజేష్, ఉకే కృష్ణవేణి, గణేష్ రెడ్డి, యాకూబ్ అలి, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఉపాధిని దెబ్బతీయొద్దు

### - ఇసుక రీచ్‌ల గిరిజన సొసైటీల చైర్మన్లు, సొసైటీ సభ్యులు



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:** మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని గిరిజన సొసైటీ ఇసుక రీచ్‌లపై జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఇసుక సొసైటీల చైర్మన్లు, సొసైటీ సభ్యులు కోరారు. అపోహలు తొలగించేందుకే తాము సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. గురువారం మణుగూరు లోని డీ వీ గ్రాండ్ లో ఇసుక రీచ్ ల గిరిజన సొసైటీల చైర్మన్లు, కమిటీ ల సభ్యులు కలిసి ఏర్పాటు విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ర్యాంపులన్నీ నిబంధనల ప్రకారమే నడుస్తున్నాయని స్పష్టం చేశారు. కొత్త ఇసుక పాలసీలో అక్రమాలకు, ఓవర్ లోడుకు, జీరో దందాలకు తావులేదన్నారు. రాజకీయ రంగు పులిమి వేలాది గిరిజన కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీయవద్దని, ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే సరిచేసుకుంటామని అన్నారు. తప్పుంటే ఆధారాలు చూపించాలని, అన్ని సొసైటీ సభ్యుల ముందే అందరి సమక్షంలో సమాధానం చెప్పేందుకు సిద్ధమని వారు తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం



**కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ కిష్టయ్య బంజర లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు , కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ , కల్లూరు మున్సిపల్ కమిషనర్, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యాసా నాగమణి శ్రీకాంత్, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, నోటి కృష్ణారెడ్డి, జంగం నరసింహ రావు, బైర్ల కాంతారావు కిష్టయ్య బంజర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, జూన్ 25, ప్రభాతవార్త :**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే హౌస్‌టుహౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 46వ డివిజన్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ జిల్లా కలెక్టర్‌కు వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా ఫారమ్‌లో వివరాలు నమోదు చేసి అధికారులకు తిరిగి సమర్పించారు. ఎస్ఐఅర్ కార్యక్రమ నిర్వహణ, ఫారమ్‌ల పంపిణీ, సేకరణ విధానాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత గల ఓటరును గుర్తించి, వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఎన్నికల సంఘానికి క్షేత్రస్థాయి ప్రతినిధులుగా వ్యవహరిస్తారని, వారి పని తీరుపైనే ఈ కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసే సమయంలో ప్రజలకు తలెత్తే సందేహాలను నివృత్తి చేస్తూ, కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో మొదటి నాలుగు నుంచి ఐదు రోజులలోపు ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఫారమ్‌లను అందజేసే సమయంలో వాటిని పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, తదుపరి సందర్శనలో వాటిని సేకరిస్తామని స్పష్టం చేయాలని చెప్పారు. ఫారమ్‌లు సమర్పించని పక్షంలో సంబంధిత వ్యక్తుల పేర్లు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో కనిపించవని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు లేదా ఫారమ్‌లు స్వయంగా నింపలేని వారికి బీఎల్ఓలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరుకి తప్పని సరిగా ఎన్యుమరేషన్ ఫారమ్ అందేలా చూడాలని, ఇంట్లో లేని సందర్భాల్లో కనీసం మూడు సార్లు సందర్శించి ఫారమ్ అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫారమ్ పంపిణీ జరిగినట్లు రసీదు లేదా ఇతర ఆధారాలు భద్రపరచుకోవాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉన్న అర్హులైన ఓటర్ల నుంచి ఈ దశలో ఎలాంటి సహాయక పత్రాలు తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఓటరు జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, వివరాలు ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉంటాయని, ఫారమ్‌లు ఇవ్వని వారి పేర్లు జాబితాలో కనిపించకపోవచ్చని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివాసం మారిన వారు, అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు, కొత్తగా వచ్చిన నివాసితుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. ఇతర నియోజక వర్గాల్లో ఓటర్లుగా ఉన్నవారిని ఫారమ్8 ద్వారా ఓటు బదిలీ చేయించే చర్యలు చేపట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడికి ఫారమ్6 అందించి కొత్త ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఓటరు మరణించినట్లు, నివాసం మార్చుకున్నట్లు లేదా అక్కడ నివసించడం లేదని సమాచారం వచ్చినప్పుడు తగిన ఆధారాలు, స్థానికుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, సరైన ధృవీకరణ లేకుండా ఏ ఓటరు పేరును తొలగించరాదని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణలో పారదర్శకత, నిష్పాక్షికత తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు రాబోయే మూడు నెలలపాటు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరుని చేరుకుని వారి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఈఆర్వోలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఫారమ్‌ల పంపిణీ నుంచి సేకరణ వరకు ప్రతి దశలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓలు తమ సాధారణ విధులతో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎస్ఐఆర్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్‌వో కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ



**కొత్తగూడెం టౌన్, జూన్ 25 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎంహెచ్‌వోను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు పూర్తిస్థాయిలో అందించేందుకు డీఎంహెచ్‌వో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గిరిజనులు అధిక సంఖ్యలో నివసిస్తున్న భద్రాద్రి జిల్లాలో గిరిజన వ్యక్తి డీఎంహెచ్‌వోగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్పించడంతోపాటు పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేయుటకు డీఎంహెచ్‌వో కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ట్రెజరర్ బానోత్ రమేష్, జేఏసీ కో కన్వీనర్ మురళీకృష్ణ, డాక్టర్ ప్రసాద్, మోహన్,రాంప్రసాద్.జానకి పాల్గొన్నారు.

# "సర్" పేరుతో ఓటు చోరీ చేసి రాజకీయలబ్ది పొందాలనే బీజేపీ కుట్ర

- ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎం.డి. గౌస్ పాషా



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:** "సర్" పేరుతో ఓటు చోరీ చేసి రాజకీయలబ్ది పొందాలనే బీజేపీ కుట్రలను నిలువరించడమే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష ్యం అని, ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎం.డి. గౌస్ పాషా అన్నారు. లక్ష్మీ దేవిపల్లి మండలంలో ప్రతిష్ఠాత్మకమైన సర్ కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ఓటర్లు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎన్యూమరేషన్ ఫారంలో ఓటర్లకు సంబంధించిన అన్ని వివరాలను తప్పులు లేకుండా, కూలంకషంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల శ్రీనివాస్, ప్రశాంతినగర్ సర్పంచ్ అజ్మీరా లైలా, ఈవివిధ పార్టీల ముఖ్య నాయకులు, బీఎల్ఓలు పాయం వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, తాటి వరప్రసాద్, ఫహీమ్ పాషా ఘంటసాల దుర్గారావు, దంచలపూడి సరిత, చిన్న, సలీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ డే



**కొత్తగూడెం టౌన్, జూన్ 25 ప్రభాతవార్త:** భద్రాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమర్జెన్సీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు జైలు శిక్ష అనుభవించిన వారితో, ప్రముఖులతో, పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, ఎమర్జెన్సీ సమయంలో జైలు శిక్ష అనుభవించిన వారు మాట్లాడుతూ... ఇందిరాగాంధీ నాడు ఎన్నికల్లో దొడ్డిదారిన గెలిచిన కారణంగా వారి మీద పోటీ చేసిన రామ్ నారాయణ గారు కోర్టులో కేసు వేయడం వల్ల నాడు అలహాబాద్ న్యాయస్థానం ఇందిరాగాంధీని ఎన్నిక చెల్లదు అని తీర్పు ఇవ్వడంతో ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వస్తుందని రాత్రికి రాత్రే ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిందని అన్నారు. దానిని వ్యతిరేకించిన ప్రతిపక్ష పార్టీల నాయకులను కార్యకర్తలను ఎక్కడికక్కడే అరెస్టు చేసి జైల్లో బంధించింది, చిత్రహింసలకు గురిచేసింది. అదేవిధంగా ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ నాడు ఎందరో పురుషులకు బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేయించి అనేక అరాచకాలకు పాల్పడ్డారు అన్నారు. వలం తన ప్రధానమంత్రి పదవిని కాపాడుకోవడం కోసమే ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ని విధించిందని కానీ నేడు కాంగ్రెస్ పాలకులు ప్రజాస్వామ్యము లోకికవాదం గురించి భారతీయ జనతా పార్టీకి నీతులు చెబుతున్నారని అన్నారు. ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ అరాచకాలను, కాంగ్రెస్ పార్టీ నాయకుల దుర్మార్గాలను ప్రతి పౌరుడికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాలరాజు, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు డాక్టర్ జటోత్ వెంకన్న, భోగి కృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోట్టుపుల్ల శ్రీనివాస్ రావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, గిరిజన మోర్చా అధ్యక్షురాలు భుక్య స్వాతి, మైనార్టీ ముఖ్య అధ్యక్షులు ఎస్.కె రహమతుల్లా, గమలాపురం సత్యనారాయణ, ఆదిముల్లా రాములు, పద్మ, ఎనుముల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- అన్నదాతల జీవితాలతో ఆడుకోవద్దు
- ఏఓ కుమార్ రాజా... ఎస్ఐ సోమేశ్వర్



**ఆళ్లపల్లి జూన్ 25 ప్రభాతవార్త:** కల్తీ విత్తనాలు నకిలీ విత్తనాలు అమ్మిన అన్నదాతల జీవితాలతో ఆడుకుంటే ఏఓ కుమార్ రాజా ఎస్ఐ సోమేశ్వర్ చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రంలో మర్కోడు ఆళ్లపల్లి గ్రామాలలో గురువారం విత్తన దుకాణాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతల జీవితాలతో ఎవరైనా అక్రమార్కులు కల్తీ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు చేపడతాయని నిబంధనలు ఉల్లంఘించిన ఫెర్టిలైజర్ మరియు సీడ్స్ దుకాణాల లైసెన్సులను తక్షణమే రద్దు చేయడం జరుగుతుందని వారన్నారు.



దుకాణ యజమానులు రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు రసీదు తప్పనిసరి ఇవ్వాలని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు దుకాణదారుడి నుండి తప్పనిసరిగా పక్కా బిల్లు (రసీదు) తీసుకోవాలి. తక్కువ ధరకే విత్తనాలు వస్తున్నాయి కదా అని విడి లూజు విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గుర్తించిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు కొనేటప్పుడు రైతులు విత్తన ప్యాకెట్లు మీద క్యూ ఆర్ కోడును చెక్ చేసుకుని లాట్ నెంబర్ సరైనదా కాదు అని రైతులు గమనించుకోవాలని విత్తన ప్యాకెట్ సీల్ సరిగ్గా ఉందో లేదో, దానిపై తయారీ మరియు గడువు తేదీలు ఉన్నాయో లేదో చూసుకోవాలని మీ ప్రాంతంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గానీ లేదా వ్యవసాయ శాఖ అధికారులకు తక్షణమే తెలియజేయాలని వారన్నారు.




# ఏరియాలోని సమస్యలపై డైరెక్టర్‌కి వినతి



**రుద్రంపూర్, జూన్ 25 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా లో ఉన్న సమస్యలపై, గౌతమ్ పూర్ కాలనీ లో ఉన్న వ్యాయామశాల శిధిలావస్థలో ఉన్నందున ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సింగరేణి సంస్థ ప్రాజెక్టు ప్లానింగ్ డైరెక్టర్ కొవ్వుల వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గౌతమ్ పూర్ కాలనీ లో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగుల కుటుంబాలు, యువకులు, వ్యాయామశాల నందు వ్యాయామం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉందని, ముఖ్యంగా వ్యాయామశాల ప్రారంభమై 30 సంవత్సరాలు కావస్తున్నవి, పురాతనమైనందు న బిల్డింగ్ యొక్క పైకప్పు పెచ్చులు ఊడుతూ జిమ్ చేసేటప్పుడు మీద పడుచున్నవి, వ్యాయామశాలలో ఉన్న పరికరాలు చాలా పాతవి అవడంతో వాటిని వాడడం చాలా ఇబ్బంది కలుగుచున్నది, కావున వాటిని తొలగించి కొత్తవి ఇచ్చే విధంగా చూడాలని కోరడమైనది, పైన పేర్కొన్న విషయాలపై డైరెక్టర్(ప్రాజెక్టు ప్లానింగ్) సానుకూల స్పందించి వ్యాయామశాల పునర్ నిర్మించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన గుర్తింపు సంఘం...

- ఆర్ఎల్‌సీ చర్చల అనంతరం సింగరేణి భవన్‌లో కీలక భేటీ

**కొత్తగూడెం, జూన్ 25 ప్రభాతవార్త:**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఆర్ఎల్‌సీ సమక్షంలో సమ్మె నోటీసుపై జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం నాయకులు సింగరేణి భవన్‌లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రూలను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, అసంతృప్తికి కారణమైన అంశాలు, సమ్మె నోటీసు వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పలు సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోకపోవడం వల్ల కార్మికుల్లో తీవ్ర ఆవేదన, అసంతృప్తి నెలకొన్నదని పేర్కొన్నారు.పదోన్నతులు, బదిలీలు, వారసత్వ ఉద్యోగాలు, కేడర్ సమస్యలు, సంక్షేమ అంశాలు, భద్రతా ప్రమాణాలు వంటి పలు సమస్యల పరిష్కారంలో జాప్యం జరగడం వల్లే కార్మికులు సమ్మె నోటీసు దిశగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. గుర్తింపు సంఘం ప్రతిపాదనలను సానుకూలంగా స్వీకరించిన యాజమాన్యం, కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపింది. త్వరలోనే స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమగ్ర చర్చ జరిపి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కె. సారయ్యతో పాటు డైరెక్టర్లు మరియు గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు లైఫ్ ఇన్సూరెన్స్‌సౌకర్యం కల్పించడం పట్ల హర్షం

**- కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి: టియస్ యుటిఎఫ్**



**బోనకల్, ప్రభాతవార్త :** కాంట్రాక్టు ఉద్యోగులకు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం పట్ల టియస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కేజీబీవీ బోనకల్ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, బేసిక్ పే అమలు చేయాలని ఆప్షనల్ హాలిడే సౌకర్యాలు కల్పించాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు భాణోతు. రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ప్రారంభమైన సర్

**- పారదర్శకంగా నమోదు ప్రక్రియకు చర్యలు**

**- ప్రక్రియను ప్రారంభించి పర్యవేక్షించిన తాసిల్దార్ రాంబాబు**

**మధిర జూన్ 23 ప్రభాతవార్త:**



ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) గురువారం మండలంలో ప్రారంభమైంది. బూత్ స్థాయి గణాంక అధికారులు ఇంటింటికి వెళ్లి నమోదు ప్రక్రియ కు అవసరమైన చర్యలను చేపట్టారు. మధిర తహసిల్దార్ రాళ్లబండి రాంబాబు సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆర్ ఐ భాను ప్రసాద్ తో కలిసి పర్యవేక్షించారు. మండల పరిధిలోని 66 పోలింగ్ బూతులలో అధికారులు ఎన్నిమరేషన్ ఫారాలను ఇంటింటికి అందించడం ప్రారంభించారు. బూత్ లెవెల్ స్థాయిలో అధికార యంత్రాంగం కు తోడు రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లు ఈ ప్రక్రియలో పాల్గొంటూ ప్రతి ఓటు నమోదు లో అవసరమైన సవరణలు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక ఓటర్ వారి వారి కుటుంబంలోని ఓటర్ల మ్యాపింగ్ తోపాటు అవసరమైన డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకొని నమోదు అధికారులకు సహకరించాలని తాసిల్దార్ రాంబాబు కోరారు. ఇదిలా ఉండగా మధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం ప్రారంభం కావలసిన ఎన్యూమరేషన్ ప్రక్రియ కొంత ఉద్యోగ సంబంధ బాధ్యతల నేపథ్యంలో కొంతమంది ఎన్యుమరేటర్లు విధుల్లో పాల్గొనలేదని తెలిసింది. అలాగే ఇప్పటివరకు కొనసాగిన మ్యాపింగ్ ప్రక్రియలో కూడా పారదర్శకత లేకపోవడం తో మధిర మండలంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియపై కొంత ఆందోళన కొన్నదని దీని ప్రభావంతో ఓటర్ల నమోదుపై ప్రభావం చూపుతోందని రాజకీయ పార్టీల నాయకులు ఆందోళన వ్యక్తం చేయడం కనిపించింది. అయితే ప్రతి ఒక్క ఓటర్ నమోదు కు సంబంధించి మ్యాపింగ్ తో పాటు అన్ని విధాల అవసరమైన అంశాలను క్రోడీకరిస్తూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేసేందుకు క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లకు శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. మధిర మండలం లో గురువారం ప్రారంభమైన సమగ్ర ఓటర్ల జాబితా ప్రక్షాళఎస్ఐఆర్ ప్రక్రియలో మొదలైన ఇంటింటికి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీచేస్తున్నారు. ఎస్ఐఆర్ లో భాగంగా మండలం లోని 66 బూతులలో అధికారులు ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల గణన చేపట్టారు.ఓటర్లు తమ ఇంటికి వచ్చే బీఎల్ఓ లకు సహకరించి ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేసి ఇవ్వాలని తహసీల్దార్ రాంబాబు కోరారు.

# చింతకాని పీహెచ్‌సీనీ డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మిక తనిఖీ...

**చింతకాని ప్రభాతవార్త జూన్ 25:**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామారావు చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన సన్నాహాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి వ్యాక్సిన్ నిల్వలు, కోల్డ్ చైన్ నిర్వహణ, పోలియో బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవగాహన కార్యక్రమాల అమలును సమీక్షి ంచారు. లక్ష్యంగా ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, రికార్డులు, ఔషధ నిల్వలు, పరిశుభ్రత రోగులకు అందుతున్న సేవలను కూడా పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. ఎం.డి. అల్తాఫ్, డా. ఎం. శ్రీదేవి, స్టాఫ్ నర్స్ లు తుడుం అరుణ , టేకుమట్ల అనురాధ, సూపర్వైజర్ లు, ఫార్మసిస్టులు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**- అవగాహన సదస్సులో రూరల్ ఎస్సై విశ్వతేజ**

**మధిర జూన్ 23 ప్రభాతవార్త:**




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్సై విశ్వతేజ కోరారు. గురువారంమధిర మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ దుంప పద్మ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ దుంప పద్మ, రూరల్ ఎస్సై విశ్వతేజ మాట్లాడుతూ యువత డ్రగ్స్ రాకెట్ మత్తుకు అలవాటు పడకుండా మంచిగా చదువుకోవాలని మంచి ప్రయోజకులు కావాలని ఎవరైనా డ్రగ్స్ గ్రామంలోకి వచ్చినట్టు సమాచారం వస్తే నాకు గాని రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్, గాని సమాచారం ఇవ్వగలరు యువతకు మంచి భవిష్యత్తు ఉంది డ్రగ్స్ కి అలవాటు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరబాబు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శాస్త్రి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ విజయవంతంకై కళాజాత ప్రచారాలు

**మధిర జూన్ 23 ప్రభాతవార్త:** ఈనెల30న నియోజకవర్గ పరిధిలోని



మత్కేపల్లి జగన్నాథపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ కళాజాత బృందం గ్రామాలలో ప్రదర్శనలు ఇచ్చింది. సిరిపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ దుంప పద్మావతి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళారూపాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కళాకారులు ఆటపాటలు మిమిక్రీ మ్యాజికల్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు బీరెల్లి రమణ టీం లీడర్ కొమ్ము రమేష్ చాపలమడుగు కోటేశ్వరరావు మేడ ముత్తయ్య బంక భద్రయ్య మాచర్ల కృష్ణ బానోతు రవి మునగాల వెంకటరత్నం గ్రామపంచాయతీ కార్యదర్శి బి.సైదులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సభ విజయవంతానికి సన్నాహక సమావేశం....

**చింతకాని ప్రభాతవార్త జూన్ 25:**



ఈ నెల 30వ తేదీన మత్కేపల్లి క్రాస్ రోడ్‌లో జరగనున్న సీఎం రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోనిపాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చేలా కార్యాచరణ రూపొందించారు. గ్రామాల వారీగా విస్తృత ప్రచారం చేపట్టి సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, అధికార ప్రతినిధి జోనల్ ఇంచార్జి కూరపాటి కిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్ర శేషగిరిరావు, మండల కాంగ్రెస్ నాయకులు అలస్యం బసవయ్య, నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం నాయకులు మద్దినేని నాగేశ్వరరావు, తన్నీరు శీను, తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురంలో సుడిగాలి పర్యటన చేసిన లింగాల

**చింతకాని ప్రభాతవార్త జూన్ 25:**

మండల పరిధిలోని రామకృష్ణాపురంలో బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గురువారం సాయంత్రం విస్తృతముగ సుడిగాలిపర్యటన చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్ఐఆర్)ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానిక నాయకులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య,మంకెన రమేష్,బొడ్డు వెంకట రామయ్య, గురజాల హనుమంతరావు,రవీంద్ర రెడ్డి,పోనుగోటి రత్నాకర్, కన్నెబోయిన కుటుంబరావు, పిన్నెల్లి శ్రీనివాస్,శెట్టి మోహనరావు, పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

- జన సంద్రంలా సాగిన మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీ
- రైల్వే స్టేషన్ నుండి ప్రకాశం స్టేడియం వరకు

పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, జూన్ 25 ప్రభాతవార్త:






జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నాడు మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గురువారం కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుండి ప్రకాశం స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో స్థానికులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో మాదక ద్రవ్యాల నిర్మూలన సదస్సు అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం యువతను, విద్యార్థులను మాదక ద్రవ్యాల (డ్రగ్స్) కోరల నుండి రక్షి ంచడం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ముఖ్యంగా విద్యా సంస్థలు, కళాశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులను ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని, ఇది సామాజిక రుగ్మత అని, దీనిపై పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, సినిమాలలోని మంచిని గ్రహించి చెడుని వదిలేయాలని, క్రీడలు,కళలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాను డ్రగ్స్ రహిత భద్రాద్రిగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని,డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ పి.సి.వి.రమణ, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ లు హెచ్. అబ్దుల్ రషీద్, బి.మరియధాసు, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనినా, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి...

- వేతన సవరణ పేరుతో రాజకీయాలు చేయడం సరికాదు...
- బొగ్గు కుంభకోణం పేరుతో బిఆర్ఎస్ చేస్తున్నది గోబెల్స్ ప్రచారమే
- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నేత మాధవ నాయక్



కొత్తగూడెం, జూన్ 25 ప్రభాతవార్త:

జేబీసీసీఐ 12వ వేతన కమిటీ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిరంతర పోరాటం చేస్తున్నది బీఎంఎస్ మాత్రమేనని, కొన్ని సంఘాలు 12వ వేతన సవరణ కమిటీ ఏర్పాటు పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రచారం చేస్తున్నాయని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్ అన్నారు. గురువారం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని మెయిన్ వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్ పిట్ సెక్రటరీ రాజేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త కార్మిక చట్టాల అమలు ప్రక్రియ, విధివిధానాల రూపకల్పన కారణంగా కొంత సమయం పట్టవచ్చని, అయితే దీనిని సాకుగా చూపి కోల్ ఇండియా మరియు సింగరేణి యాజమాన్యం 12వ వేతన సవరణను ఆలస్యం చేయకూడదని అన్నారు. వెంటనే జేబీసీసీఐ-12ను ఏర్పాటుకు కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి యాజమాన్యాలు లెటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే 12వ వేతన సవరణ వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఈనెల 5న జరిగిన కోల్ ఇండియా అపెక్స్ బోర్డు సమావేశంలో ఇదే అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారని, ఈ విషయంలో ఇతర కార్మిక సంఘాలు కూడా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా అంశాలపై బిఆర్ఎస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని, గోబెల్స్ ప్రచారంతో కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీ.వి. కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, ల్యాబ్ వెంకటేశ్వర్లు, బి. రామ్ సింగ్, ఎ. ఠాగూర్, రాజేష్, ఇస్సాక్, కోదండరాం, ఇనుపనూరి నాగేశ్వరరావు తదితర నాయకులు, మెయిన్ వర్క్‌షాప్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె తప్పదు...

- కార్మికుల 31 డిమాండ్లపై హైదరాబాద్‌లో సుదీర్ఘ చర్చలు
- కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారమే లక్ష్యం...

కొత్తగూడెం, జూన్ 25 ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, పెండింగ్ డిమాండ్లు, ఉద్యోగ భద్రత, సంక్షేమ అంశాల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఈ నెల 8న యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసిన విషయం తెలిసిందే. కార్మికుల న్యాయమైన 31 డిమాండ్లపై స్పందించిన ఆర్ ఎల్ సి,హైదరాబాద్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ డాక్టర్ శాశ్వతి రథ్ సమక్షంలో గురువారం సుదీర్ఘ చర్చలకు హాజరయ్యారు. ఉదయం ప్రారంభమైన ఈ చర్చల్లో కార్మికుల సమస్యలు, యాజమాన్య వైఖరి, పెండింగ్ అంశాలు, అమలు కాని ఒప్పందాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక విషయాలపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్మికుల తరపున ఏఐటీయూసీ నాయకులు సమస్యల తీవ్రతను, వాటి ప్రభావాన్ని వివరంగా వివరించగా, యాజమాన్యం తన అభిప్రాయాలను వెల్లడించింది. ఇరుపక్షాల వాదనలు విన్న డిప్యూటీ లేబర్ కమిషనర్, సమస్యలపై మరింత చర్చ అవసరమని భావించి తదుపరి సమావేశాన్ని జూలై 10వ తేదీకి వాయిదా వేశారు. అయితే కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే సమ్మె తప్పదని ఏఐటీయూసీ నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు,సంక్షేమం, ఉద్యోగ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత ఉధృతమైన పోరాటాలకు సిద్ధమవుతామని వారు స్పష్టం చేశారు. ఈ చర్చల్లో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కే. సారయ్య పాల్గొన్నారు. యాజమాన్యం తరపున ఏజీఎం (పర్సనల్) అజయ్ కుమార్ చర్చల్లో హాజరయ్యారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## 28వ డివిజన్లో ఇంటింటికి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

కొత్తగూడెం టౌన్, జూన్ 25 ప్రభాతవార్త:



ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ఖ్ కార్యక్రమానికి వార్డు ప్రజలు సహకరించి తమ ఓటు హక్కును ధ్రువీకరించుకోవాలని కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి అన్నారు. డివిజన్ లో ఓటర్ల గణన పత్రాల (ఎన్యుమరేషన్ ఫారాలు) పంపిణీ ప్రక్రియ వేగంగా సాగుతోందని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ ప్రణాళిక మేరకు గురువారం నుంచి 28వ డివిజన్ రైతర్రస్తే, గొల్లగూడెం పరిధిలోని పోలింగ్ కేంద్రాలలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) కృష్ణవేణి, సౌజన్య ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సర్వే చేపడుతున్నారని స్పష్టం చేశారు. డివిజన్ ప్రజలు తమ సందేహాల నివృత్తికి బిఎల్ వో , కాంగ్రెస్ బిఎల్ ఏల సహకారం తీసుకోవాలని కోరారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- డిఎమ్హెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్

కొత్తగూడెం టౌన్, జూన్ 25 ప్రభాతవార్త:



ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఎమ్హెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్కె) కింద పనిచేస్తున్న వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి, పిల్లల్లో జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల, అభివృద్ధి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆర్బిఎస్కె బృందాలు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్, సిహెచ్ఓ నాగభూషణం, ఆర్బిఎస్కె కోఆర్డినేటర్లు, వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## జూలై 1న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్ఇంటర్వ్యూ...

**- డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్**

**ఖమ్మం వైద్య విభాగం, జూన్ 25(ప్రభాతవార్త):**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు అత్యవసర ప్రాతిపదికన జూలై 1న వాక్ఇన్ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలనే ఉద్దేశ్యంతో కేవలం జూలై2026, ఆగస్టు2026 నెలలకు మాత్రమే తాత్కాలిక ప్రాతిపదికన ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. మధిర ఏరియా ఆసుపత్రికి ఒకరు, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు గైనకాలజీ (ఓ బి జి ) స్పెషలిస్టులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన ప్రతి వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్తో పాటు ఎంఎస్ (ఓబీ జి వై ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో



కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ఎంఎస్ (ఓబీ జి వై )లో సాధించిన మార్కుల మెరిట్, గైనకాలజీ విభాగంలో గత ప్రభుత్వ సేవల అనుభవం, వాక్ఇన్ ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా మాత్రమే జరుగుతుందని తెలిపారు. వాక్ఇన్ఇంటర్వ్యూ జూలై 1, 2026 తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ), వి. వెంకటాయపాలెం, ఖమ్మంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఎఫ్ 2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధ్రువపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్ఇన్ ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, ఖమ్మంలోని సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని డీసీహెచ్ఎస్ డా. కె. రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సిపిఐ పార్టీలో చేరిన పుటానీ తండా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు బానోత్ కిషన్, పవన్

**రఘునాథపాలెం, ప్రభాతవార్త జూన్ 25:**

రఘునాధపాలెం మండలం పుటాని తండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బానోతు కిషన్, బానోతు పవన్ లు గురువారం స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, జిల్లా సమితి సభ్యులు చింతల రమేష్ ల సమక్షంలో సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యులు చింతల రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని, రజబ్ అలీ గారి స్ఫూర్తితో మండలంలో సిపిఐ పార్టీని బలమైన శక్తిగా నిలపాలని దానికి అందరూ కృషి కావాలని ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూనే ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సమితి సభ్యులు గుండ్ల అశోక్



, బానోతు నాగేశ్వరరావు, నాదెండ్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## భద్రాచలంలో అర్ధరాత్రి సీఐ నాగరాజు ఆకస్మిక తనిఖీలు

**- పలు లాడ్జీలలో ముమ్మర సోదాలు**

**- పట్టణవ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**







భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి పోలీసులు ముమ్మర గస్తీ నిర్వహించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సీఐ స్వయంగా రంగంలోకి దిగి రాత్రంతా పెట్రోలింగ్ చేపట్టారు.

**- లాడ్జీలలో తనిఖీలు:**

ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని పలు లాడ్జీలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. లాడ్జీలలోని గదులను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, అక్కడ బస చేసిన వారి వివరాలను, ఆధార్ కార్డ్స్ మరియు ఇతర గుర్తింపు కార్డులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లాడ్జీల నిర్వాహకులకు సీఐ నాగరాజు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**- విస్తృతంగా వాహన చెకింగ్:**

అదేవిధంగా పట్టణంలోని ముఖ్య కూడళ్లలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు (డ్రంక్ అండ్ డ్రైవ్, వెహికల్ చెకింగ్) చేపట్టారు. అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే వాహనదారులను ఆపి వివరాలు సేకరించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ముమ్మర పెట్రోలింగ్ మరియు ఆకస్మిక తనిఖీల్లో సీఐతో పాటు పట్టణ పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## శానిటేషన్ స్వీపింగ్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

**- జిల్లా కోఆర్డినేటర్ ఎం.సునీత**

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 25, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లాలోని ఖమ్మం డిగ్రీ కళాశాల, టేకులపల్లి, అంబేద్కర్, దానవాయిగూడెం ,కూసుమంచి ,మధిర, నేలకొండపల్లి , అడవిమల్లేల, ఎర్రుపాలెం, కల్లూరు, వైరా, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర, పాఠశాల కళాశాలలో స్వీపింగ్ తో పాటు శానిటేషన్ నిర్వహణపై అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎం.సునీత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరంకు సంబంధించిన టెండర్ల దరఖాస్తు ఫారాలు ఈనెల 27నుండి 29వ తేదీ వరకు పని దినములలో టేకులపల్లి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ జూనియర్ కళాశాల బాలికల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు మొత్తాన్ని ఎస్బిఐ బ్యాంకులో డీడీ రూపంలో చెల్లించాలని సూచించారు 30వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్లను తెరవనున్నట్లు తెలిపారు.

## విదేశాలకు తీసుకువెళ్తానని ఆరు లక్షలు వసూలు

**- మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి**

**- విలేకరుల సమావేశంలో బాధితుల ఆవేదన**

**ఖమ్మం జూన్ 25, ప్రభాతవార్త:**




విదేశాల్లో లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఆరు లక్షల వరకు వసూలు చేసి, మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు సోందుమియా ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోందుమియా మాట్లాడుతూ.. ఖమ్మం దానవాయిగూడెంకు చెందిన ఒక వ్యక్తి కువైట్లో ఉద్యోగం చేస్తున్నాడని, తమకు తెలిసిన ఏజెన్సీకి డబ్బులు చెల్లిస్తే అబ్రాడ్ వెళ్లవచ్చని నమ్మబలికినట్లు తెలిపారు. తన అల్లుళ్లకు ఉద్యోగం వస్తుందనే ఆశతో ఆ వ్యక్తి చూపించిన కన్సల్టెన్సీ వారి ఖాతాకు తన సతీమణి పేరుతో ఎస్బిఐ బ్యాంక్ నుండి దఫాల వారీగా గబుదాబీ కమర్షియల్ బ్యాంక్ ఖాతా నెంబర్ కు ఇద్దరి కి ఆరు లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఆరు నెలలైనా ఉద్యోగం ఇవ్వకపోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని అడుగగా తనకు ఇవ్వలేదు, కన్సల్టెన్సీ వారిని అడగండి అంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. కన్సల్టెన్సీ వారిని అడుగగా తమకేం సంబంధం లేదని, మిమ్మల్ని సంప్రదించిన వ్యక్తులను అడగాలని చెప్పినట్లు తెలిపారు. ఇటీవలనే ఖమ్మం వచ్చిన ఆ వ్యక్తిని డబ్బులు అవసరం పై తాము నిలదీయగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమను మోసం చేసిన వ్యక్తుతో పాటు అతని తండ్రి పై చర్యలు తీసుకుని తమకు డబ్బుల్ని ఇప్పించాలని వేడుకున్నారూ. లేకుంటే తనకు చావే గతి అని, తాను వడ్డీకి అప్పుతెచ్చి డబ్బులు ఇచ్చినట్లు వాపోయాడు. ఈ సమావేశంలో సోందుమియా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో పవర్ ఎంప్లాయ్స్ జేఏసీ ఆందోళన

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:**

వైటీపీఎస్ స్టేజ్1, స్టేజ్2 లలోని యాష్, కోల్ ప్లాంట్‌లను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను నిరసిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయ్స్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం భోజన విరామ సమయంలో బీటీపీఎస్ వద్ద ధర్నా నిర్వహించారు. జెన్‌కో యాజమాన్యానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో ఉద్యోగులు పెద్దసంఖ్యలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ రీజినల్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటీకరణను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ నెల 26 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు బీటీపీఎస్ ప్రధాన గేటు వద్ద గేట్ మీటింగ్‌లు




నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు బి. రవి ప్రసాద్, నరేష్, వి. ప్రసాద్, బి. సత్యనారాయణ, శోభన్, వరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా పీకేఓసీ 2లో కార్మికుల నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:**

మణుగూరు ఏరియా మనుగడను కాపాడాలని డిమాండ్ చేస్తూ "సేవ్ మణుగూరు" పేరుతో గురువారం పీకేఓసీ 2 లో సింగరేణి కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి కార్మికుల నినాదాలతో ఓపెన్ కాస్ట్ పరిసరాలను హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై. రామ్ గోపాల్ మాట్లాడుతూ.. సింగరేణికి కొంగుబంగారమైన మణుగూరు ఏరియాలోని పీకేఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను వేలం పాట లేకుండా సింగరేణి సంస్థకే బేషరతుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బ్లాక్ మణుగూరు ఏరియా మనుగడకు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, దీనిని ప్రైవేట్ పరం చేస్తే ఇక్కడ పనిచేస్తున్న 2,400 మంది సింగరేణి కార్మికులు, సుమారు 3,000 మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మణుగూరు ఏరియా 1/70 చట్టం పరిధిలో ఉందని, ఇక్కడ ప్రభుత్వ రంగ




సంస్థలకు తప్ప ప్రైవేట్ వ్యక్తులకు మైనింగ్ కేటాయించడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు వారిని అనుమతించబోమని, కార్మికుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి త్యాగాలకైనా, పోరాటాలకైనా ఏఐటీయూసీ సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు జానకి ప్రసాద్, నాగుల సతీష్ కుమార్, రవి, రమేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పీకేఓసీ 2 కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు జీవో 6 వర్తింపజేయాలి

**- టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:**

రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 6 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 6 వర్తింపజేసేలా తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 12,732 గ్రామపంచాయతీల్లో ఆన్‌లైన్‌లో నమోదైన 54,200 మందితో పాటు, మరో 6 వేల మంది నమోదు కాని కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని



తెలిపారు. ప్రభుత్వం జీవో 6 ద్వారా పెంచిన కొత్త వేతనాలను, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఈ గ్రామపంచాయతీ వర్కర్లకు కూడా వర్తింపజేయాలని కోరారు. అలాగే ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించడంతో పాటు.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని ఆయన కోరారు.

## ఎంఎస్ఆర్ హాస్పిటల్ మల్టీస్పెషాలిటీ కేర్ ప్రారంభం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:**

మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఎస్ ర్ హాస్పిటల్ మల్టీస్పెషాలిటీ కేర్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. మెరుగైన వైద్యం అందించడంలో ఇటువంటి ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం మార్తి శ్రీనివాసరావు, డాక్టర్ సాయిమోహన్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ



నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల, పార్టీల నాయకులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డీఎస్పీ రవీందర్ రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 25:**

విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మణుగూరు డీఎస్పి వంగా రవీందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ల ఆధ్వర్యంలో గ్రామంలో గల శ్రీ విద్య జూనియర్ కళాశాలలో విద్యార్థులతో గురువారం యాంటీడ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మత్తు



పదార్థాలకు, డ్రగ్స్ కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కు సంబంధించిన అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని అయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.




## మణుగూరులో ఎస్ఐఆర్ పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్25:** మణుగూరు మున్సిపాలిటీ



పరిధిలోని సుందరయ్య నగర్ 126 బూత్ నందు గురువారం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్యవేక్షి ంచారు. పార్టీ మాజీ మణుగూరు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మాజీ టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ పర్యవేక్షణ జరిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల నరసింహారావు, రావులపల్లి వెంకటేష్, షేక్ మోలానా, యువజన నాయకులు ఆవుల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మణుగూరు మండల అధ్యక్షులు దేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యక్తిగత వికాసానికి మూల స్తంభం

**- చదువే మన భవిష్యత్తును తీర్చిదిద్దే సాధనం**

**- విద్యార్థులు చెడు వ్యసనాలకులోను కావద్దు**

**- అశ్వాపురం ఎస్ఐ రాజేష్**

**అశ్వాపురం, ప్రభాతవార్త జూన్ 25:**

విద్య వ్యక్తిగత వికాసానికి మూల స్తంభం అని, చదువే మన భవిష్యత్తును, మన కుటుంబ భవిష్యత్తును సామాజిక అభివృద్ధిని తీర్చిదిద్దే సాధనమని, విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కావద్దని అశ్వాపురం ఎస్ఐ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అశ్వాపురం ప్రభుత్వ కళాశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యార్థులతో మాట్లాడుతూ అశ్వాపురం మండలాన్ని సంపూర్ణ గంజాయి మాదకద్రవ్యాల రహిత మండలంగా తీర్చిదిద్దడానికి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవాటు చేసుకోవాలని, సుమతీ శతకంలో చెప్పినట్లు తల్లిదండ్రులకు పుత్రుడు జన్మించినప్పుడు కలిగే ఆనందం కంటే జనులు ఆ పుత్రుని పొగుడుతుంటే వచ్చే ఆనందం చాలా గొప్పది అన్నారు. విద్యార్థులంతా మంచి వాతావరణంలో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు. మీరు పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం గంజాయి మాదకద్రవ్యాల వల్ల కలిగే అవాంతరాలను, వాటి వల్ల కలిగే నష్టాలను సూచిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం





**ఇల్లందు అర్బన్, జూన్ 25, ప్రభాతవార్త:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జేకే ఓసీపీ పరిధిలోని ఖాళీ స్థలాల్లో గురువారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేకే5 ఓసీపీ ప్రాజెక్టు అధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం జనరల్ మేనేజర్ శ్రీ వి. కృష్ణయ్య చేతుల మీదుగా సేవా సమితి సభ్యులకు జ్యూట్ బ్యాగులు, మొక్కలను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేకే5 ఓసీపీ మేనేజర్ పులి పూర్ణచంద్రరావు, పర్యావరణ అధికారి ఎన్. సతీష్ కుమార్, సేవా సమితి కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేను నిర్లక్ష్యం చేయొద్దు

**ఇల్లందు అర్బన్, జూన్ 25, ప్రభాతవార్త :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభమైందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సర్వేలో సహకరించాలని 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ సూచించారు. గురువారం 22వ వార్డులో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నేటి నుంచి నెల రోజుల పాటు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులు ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిలో అవసరమైన వివరాలను పూర్తిగా నింపి ఒక ఫారాన్ని అధికారులకు అందజేసి, మరొక ఫారాన్ని తమ వద్ద భద్రపరచుకోవాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని ప్రస్తుత ఓటర్ల వివరాలతో మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. సర్వేను నిర్లక్ష్యం చేయడం వల్ల ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని, తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ బాలరాజు, వార్డ్ ఆఫీసర్ రజిని, అంగన్‌వాడీ టీచర్ అజ్మీర సక్కుబాయి, బీఎల్ఏలు కోలపురి ఝాన్సీ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.



# సర్‌ను సద్వినియోగం చేసుకోవాలి: వైస్ చైర్మన్

**ఇల్లందు, జూన్ 25, ప్రభాతవార్త:**

ఓటరు సవరణ సర్ ప్రక్రియను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు విజ్ఞప్తి చేశారు. గురువారం 17వ వార్డులో ఓటర్ సవరణ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్ తో ప్రతి ఒక్కరు తమ ఓటుకు సంబంధించిన పూర్తి వివరాలను సమగ్రంగా సమీక్షించుకోవచ్చని ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని ఈ సదవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలని తెలిపారు. సర్ ను నిరక్ష ్యం చేస్తే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వోలు నాగమణి కాంగ్రెస్ నాయకులు జియా, ఖాదర్ మల్లయ్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఒకే రోజు పల్స్ పోలియో టీకాలు వేయించి పోలియోను తరిమిద్దాం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఈనెల 28వ తారీకు ఆదివారం రోజున జరిగబోయే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి మండల్ లెవెల్ టాస్క్ ఫోర్స్ సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ వేపూరి రవీందర్ నాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ 05 సంవత్సరాల వయసు పిల్లల్లో పోలియో వ్యాధిని ఎదుర్కోవడానికి కావలసిన రోగ నిరోధక శక్తిని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా 5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ ఒకే రోజు వేయడం జరుగుతుందని రొటీన్ గా వ్యాక్సినేషన్ లో వేసే పోలియో చుక్కలకు అదనంగా ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని దీనిని లబ్ధిదారులైన పిల్లలందరికీ అందేటట్లు అధికారులు అనధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలు అందరూ ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు మండలంలో మొత్తం 4562 మంది పిల్లలకు మొత్తం 5 రూట్లు ఏర్పాటు చేసి 50 బూతుల ఏర్పాటు చేయడం ద్వారా వైద్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తల ద్వారా అందజేయడం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో ।దిదీలీ ప్రాజెక్ట్ అధికారి మట్టా సరోజిని, ఏపీఓ శ్రీనివాస్ రావు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి పున్నమయ్య, గుజ్జా విజయ, కౌసల్య సింగ్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మి ్మ, నిర్మల, వాసవి తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## మాంటిస్సోరి పాఠశాల నిర్వహణపై సేవలాల్ సేన మండిపాటు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల రక్షణ కోసం ఏజెన్సీ




చట్టాలను విద్యాశాఖ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ టేకులపల్లి మండల కేంద్రంలో నిబంధనలను విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ మాంటిస్సోరి పాఠశాల తీరుపై మండల అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనేతర యజమాని ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాలకు కేవలం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో నుండి మాత్రమే అనుమతి ఉందని మిగిలిన ఏ ప్రభుత్వ శాఖ నుండి కూడా చట్టబద్ధమైన పర్మిషన్లు లేవని నిబంధనల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలకు నిర్దేశిత దూరంలోనే ప్రైవేట్ పాఠశాలలు ఉండాలనే నియమాన్ని తుంగలో తొక్కి స్థానిక టేకులపల్లి యుపిఎస్ పాఠశాలలకు కేవలం 200 మీటర్ల దూరంలోనే ఈ ప్రైవేట్ పాఠశాల ఏర్పాటు చేయడం అధికారుల నిరక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు విద్యార్థులకు కనీస ఆటస్థలం కూడా లేని ఈ పాఠశాలకు ఏలా అనుమతులు మంజూరు చేశారో అర్థం కావడం లేదని చట్టాలను పక్కనపెట్టి నిరుపేద తల్లిదండ్రులకు నుండి అధిక ఫీజులు అసలు చేస్తూ భారీగా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలకు కచ్చితంగా సొంత లేదా లేదు తీసుకున్న ఆటస్థలం ఉండాలి కానీ ఈ పాఠశాలలో పిల్లలకు ఆడుకునే స్థలం లేదు ప్రభుత్వ సంస్థలకు దెబ్బతీసే విధంగా వాటిని అత్యంత సమీపంలో కేవలం 200 మీటర్ల దూరంలో ప్రవేట్ స్కూల్ లకు అనుమతులు ఇవ్వడం చట్ట విరుద్ధం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి అధిక ఫీజులు వసూలు చేస్తూ గిరిజన ప్రాంతాల్లో భూముల లీజులు తీసుకోవడం లేదా వ్యాపారం చేయడంపై ఉన్న చట్టపరమైన అనుమతులు ఈ పాఠశాలలకు లేవు ప్రమాదాలు జరిగితే పిల్లలు రక్షణ కోసం ఫైర్ డిపార్ట్మెంట్ నో ఎన్ఓసి తోపాటు పాఠశాలలో తాగునీరు పరిశుభ్రతపై శానిటేషన్ సర్టిఫికెట్ కచ్చితంగా ఉండాలి ఈ కనీస అనుమతులు కనీస సౌకర్యాలు ఏమీ లేకుండా కేవలం విద్యాశాఖ లు హోల్స్ తో ఏజెన్సీ చట్టాలనోల్లంగిస్తూ పాఠశాల నడపడం గిరిజన హక్కులను అవమానించడమేనని వారు పేర్కొన్నారు విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటూ నిబంధనలో విరుద్దంగా నడిపిస్తున్న ఈ మాంటిస్సోరి స్కూల్ విద్యాసంస్థలు ఉన్నత అధికారులు పర్యవేక్షి ంచి నిబంధనలు ప్రకారం సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో సేవలాల్ సేన ఆధ్వర్యంలో గిరిజన సంఘాలను తల్లిదండ్రులకు ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## బోర్‌వెల్‌కు శంకుస్థాపన

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 25:**

మండల పరిధిలోని అమరారం గ్రామపంచాయతీ పరిధిలోని సామర్లకోట గ్రామంలో గురువారం బోర్‌వెల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అమరారం సర్పంచ్ కొట్టెం శోభారాణి బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష ్యంగా బోర్‌వెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోయం సరస్వతి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం లాలయ్య, పాయం భాస్కర్, మార్త మనోజ్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బాల బాలికలకు ఆడపిల్లల అక్రమ రవాణా పై అవగాహనా కార్యక్రమం

*వైరా టౌన్ జూన్ 25 (ప్రభాతవార్త)*

నేటి బాలలే రేపటి పౌరులు అని వారిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత. ముక్యంగా యువత అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పై అవగాహనా పెంచుకుని మంచి సమాజాన్ని నిర్మించడం లో ప్రముఖ పాత్ర పోశించాలి. తెలిసి తెలియని వయసులో యువత చెడు దారిలో వెళ్తూ, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మొబైల్ ఫోన్, చెడు సహవాసాలు చేయడం ద్వారా అనైతిక కార్యక్రమాలకు అలవాటుపడుతున్నారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమం ల ద్వారా అవగాహనా పెంచుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. స్వప్న స్టూడెంట్ కౌన్సిలర్ మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద నేరంగా ఉంది. ఉద్యోగం సినిమా అవకాశలు, ప్రేమ పెళ్లి లాంటి వాటి ద్వారా మోసాలు చేసి వారిని శారీరకంగా ఉపయోగించుకుంటున్నారు, విద్యార్థులు అప్రమతంగా ఉండి మంచి జీవితాన్ని అనుభవించాలి అన్నారు. యుక్త వయసులో పిల్లలను వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని ఏదైన సమస్యలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారి లేదా స్వచ్ఛంద సంస్థ సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. సురేష్ కుమార్ ప్రజ్వల సమన్వయకర్త: మాట్లాడుతూ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పద్మ శ్రీ అవార్డు గ్రహిత సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 34500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడడం జరిగింది అని అన్నారు. ముక్యంగా యువత ఆల్కహాల్ సేవించడం మరియు అస్లీల చిత్రాలు చూడడం ద్వార చెడు దారిలో పయనిస్తూ జీవితాన్ని నాశనం చేయనుకుంటున్నారు, వీటి నిర్ములనకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ జిల్లా విద్యాశాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలను బాలబాలికలకు నిర్వహిస్తుంది. మనం అందరం కలిసి కట్టుగా దీనిపై పోరాటం చేయాలనీ, విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని దీని కొరకు విద్యార్థులు సైబర్ ట్రాఫికింగ్, అక్రమ రవాణా అంశాలపై అవగాహనా కలిగి ఉండాలని మరియు వీటి బారినపడినట్లు గ్రహిస్తే వెంటనే 100 పోలీస్ కి గాని, 1930 సైబర్ ట్రాఫికింగ్ టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి అని సూచించారు. పిల్లలు ప్రమాదంలో ఉంటే 1098, మహిళలు ప్రమాదంలో ఉంటే 181, సైబర్ సంబంధిత ప్రమాదంలో ఉంటే 1930 నెంబర్ లను సంప్రదించాలని అన్నారు. లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది. ముక్యంగా యువతులకు ఉద్యోగం సినిమా అవకాశాలు, డబ్బు ఆశ చూపి, వేరే ప్రాంతాలకు తరలించి అసాంగిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు, దీన్ని నివారించడానికి యువత అవగాహనా పెంచుకొని సమస్య లు ఎదురైనప్పుడు పోలీస్, షీ టీం లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజ్వల సిబ్బంది హరీష్, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ స్వప్న అధ్యాపక బృందం విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.



## సింగరేణి మండలం నుండి పదివేల మందిని సమీకరించాలి

### ప్రతిపక్షాలకు ప్రజాబలమే సమాధానం

### కాంగ్రెస్ నేతలు దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు

*కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న రైతు ఆశీర్వాద సభకు సింగరేణి మండలం నుండి పదివేల మందిని సమీకరించాలని సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కారేపల్లి పార్టీ కార్యాలయం నందు .గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుభరోసా నిధులు, నాణ్యమైన విద్యుత్, పంటల కొనుగోలు వంటి చర్యలతో రైతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతుల పక్షాన పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా సభకు భారీగా తరలిరావాలని కోరారు. ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ నాయకులు సమన్వయంతో జనసమీకరణ చేపట్టి సభను విజయవంతం చేయాలని సూచించారు. భారీ ప్రజాహాజరుతో ప్రతిపక్షాలకు ప్రజాభిప్రాయం తెలియజేయాలని అన్నారుప్రజలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, గృహాలకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగులకు 76 వేల ఉద్యోగాల కల్పన, మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. అతి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమా, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎస్ఐఆర్ పట్ల కాంగ్రెస్ నాయకులు బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ను ఏఐతో అనుసంధానం చేసి కేంద్ర ప్రభుత్వం తమ వ్యతిరేక ఓట్లను జాబితా నుంచి తొలగించేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు..ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, గుడుపూడి తిరుమలరావు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్,సర్పంచులు హీరాలాల్, దండు ప్రవీణ్, రాందాస్,వార్డు మెబర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## .ఓటు నమోదు ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తాసిల్దార్ సురేష్

*వైరా టౌన్ జూన్ 25 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ప్రోగ్రాం లో ఏన్యుమరేషన్ ఓటు నమోదు పత్రాలను ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్ ప్రోగ్రాం లో వైరా నియోజకవర్గంలో ని ఐదు మండలాల్లో నేటి నుంచి 27వ తేదీ వరకు ఓటు నమోదు ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్ వో లు ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ప్రతి ఓటరు ఒకే ప్రాంతంలో ఓటు ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. 2002 సంవత్సరం ఓటర్ లిస్ట్ నిబంధనల మేరకు ప్రస్తుత ఎన్యుమరేషన్ పత్రాలలో సమగ్రమైన సమాచారాన్ని ఎన్యుమరేషన్ పత్రాలలో పూర్తిచేసి బిఎల్ వో లకు అప్పగించాలని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు, బి ఎల్ ఏ లు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంద్రు శ్యాం బాబు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి

*కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృ ష్ణారెడ్డి నూతన వధూవరులను గురువారం ఆశీర్వదించారు.ఖమ్మం ఉషా హరి కన్వెన్షన్ హాల్లో కామేపల్లి మండలం పొన్నె కల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహా రెడ్డి సోదరుడు గింజల దామోదర్ రెడ్డి కుమార్తె తేజ అఖిల్ సాయి రెడ్డి వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిని రమేష్ బాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు,సర్పంచ్ కిన్నెర సుజాత నాగయ్య,బీసీ సెల్ నాయకులు చామంతుల విశ్వనాథం,లావుడియా వినోద్,మధ్యాహ్నపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

*వైరా టౌన్ జూన్ 25 (ప్రభాతవార్త)*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదివాసి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ లంబాడీ, ఎరుకల, యానాది తెగల రిజర్వేషన్ స్వర్ణోత్సవాల వేడుకలకు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో లంబాడీ సమాజం ఎస్టీ జాబితాలో చేరి నేటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్నాయని తెలిపారు. ఈ స్వర్ణోత్సవాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదివాసి విభాగం ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ, గిరిజన వర్గాల అభ్యున్నతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, రిజర్వేషన్ల ద్వారా విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించి రాజ్యాంగబద్ధ హక్కులను అందించిందని అన్నారు. నేడు గిరిజన సమాజం సాధిస్తున్న ప్రగతికి కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలే పునాది అని పేర్కొన్నారు.లంబాడీ, ఎరుకల, యానాది సహా గిరిజన తెగల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ఆ సమాజాలు ఎన్నటికీ మరవవని, గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.



## జీవాలకు చిటుక వ్యాధి నివారణ కారేపల్లిలో ప్రారంభించిన సర్పంచ్ టోనీ

*కారేపల్లి జూన్ 25 ప్రభాత వార్త*

జీవాలకు వచ్చే చిటుక వ్యాధి నివారణకు ముందస్తుగా వేసే ఎంటెరోటాక్సేమియా(ఈటీ) వ్యాక్సిన్ ను గురువారం ప్రారంభించారు. కారేపల్లిలో జరిగిన వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) ప్రారభించారు. ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ వర్షాలు పడిన వెంటనే మొలిచే లేత గడ్డిని జీవాలు తినడం వల్ల ఈ వ్యాధి రావటానికి అస్కారం ఉంటుందన్నారు. వర్షాకాలం ప్రారంభంలో జీవాలు ఒకేసారి ఎక్కువగా తినకుండా, ఉదయం కాస్త ఆలస్యంగా మందను మేతకు తీసుకెళ్లాలని సూచించారు. చిటుకు వ్యాధి సోకకుండా ముందస్తు ఈటీ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్లు శ్యామల, రాజేష్, గోపాలమమిత్రలు రేగళ్ల మంగయ్య, మోతుకూరి రామారావు, సురభి శ్రీకాంత్, కే.రవి కె.వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## సర్ కార్యక్రమంపై బిఎల్ఓలకు అవగాహన సమావేశం..

**- పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా, డిసిసి అధ్యక్షుడు నూతి...**

**సత్తుపల్లి జూన్ 25 ప్రభాతవార్త :**



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బి ఎల్ వో లకు నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. సత్తుపల్లి మండల పట్టణ స్థాయిలో ఏర్పాటుచేసిన ఈ సర్ కార్యక్రమంలో హాజరైన బి ఎల్ వో లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యానారాయణ లు ముఖ్యఅతిథిగా హాజరై బిఎల్ వాళ్లకు ఈ ఓటరు నమోదు కార్యక్రమం పై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మ్యాపింగ్



ఫార్మ్స్ విషయంలో బిఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఈ నెల 30న జరగనున్న ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ లు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్బాబు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మహమ్మద్ రెహనా కమల్ పాష , బొంతు సుమలత వేణు, సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, మండల, టౌన్, కాంగ్రెస్ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమలపాషా, పింగళి శామ్యూల్, బిఎల్వోలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లిలో "సర్" కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ రిహానా కమల్ పాషా....

**సత్తుపల్లి జూన్ 25 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని220 పోలింగ్ బూత్ పరిధిలోని 23వ వార్డులోప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రిహానా కమల్ పాషా గురువారం ప్రారంభించారు. తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు నుండి ప్రారంభమవుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండి ఓటును జాబితాలో ఉండే విధంగా చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సర్ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండాలనే లక్ష ్యంతో అధికారులు చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని చైర్పర్సన్ కోరారు. అలాగే, మరణించిన వ్యక్తుల పేర్లు ఇంకా ఓటరు జాబితాలో ఉంటే వాటి వివరాలను కుటుంబ సభ్యుల నుంచి సేకరించి, సంబంధిత అధికారులకు అందజేసి వాటిని తొలగించే ప్రక్రియను చేపట్టాలని అన్నారు. అదేవిధంగా, నివాసం మారిన వారు, అర్హత లేని ఓటర్లు లేదా



ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని కూడా తెలియజేసి ఓటరు జాబితాను తప్పులులేని విధంగా రూపొందించేందుకు ప్రజలు సహకరించాలని చైర్ పర్సన్ రెహనా కమల్ పాషా విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని రిహానా కమల్పాషా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పట్టణంలోని కౌన్సిలర్లు అందరూ కూడా దగ్గరుండి పది రోజులు పాటు వార్డులో బిఎల్ఓ ల కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా కౌన్సిలర్లను కోరుతున్నారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఐడిసి చైర్మన్ మువ్వ..

**సత్తుపల్లి జూన్ 25 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలో గురువారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర నీటిపారుదుల శాఖ చైర్మన్ మువ్వ విజయ్ బాబుపాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కొండపల్లి పరశురాం రెడ్డి, పుట్లమ్మ మనవరాలు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను చైర్మన్ మువ్వ ఆశీర్వదించారు. మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పులు ప్రసాదరావు వైదేహి దంపతుల కుమారుని వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను చైర్మన్ మువ్వ ఆశీర్వదించారు. ఇదే గ్రామానికి చెందిన గొలుసు ఏసుబాబు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆయన స్వగృహానికి వెళ్లి ఏసుబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి చైర్మన్ మువ్వ విజయ బాబు



ధైర్యం చెప్పి అవసరమైన సహాయ సహకారాలు తాను అందిస్తానని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆయన వెంట బెతుపల్లి, కాకర్లపల్లి సర్పంచులు దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) పొదిలి మారేశ్వరరావు, కొత్తూరు కోటేశ్వరావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## వంట... పొగతో తంట...

**- మధ్యాహ్న భోజనంలో కట్టెల పొయ్యిలతో కష్టాలు..**

**కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పలు ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్న ఏజెన్సీలు కట్టెల పొయ్యిలతో అనేక కష్టాలు పడుతున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు తెలుపుతున్నారు. మండలంలో 64 పాఠశాలలు, 91 ఏజెన్సీలు వారు ఉన్నారు .ప్రతి నెల కట్టలను కొనుక్కొని మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థిని విద్యార్థులకు తయారుచేసి వడ్డిస్తున్నారు. ఈ వానాకాలంలో తడిసిన పుల్లలతో అవి మండక ఊది ఊది శ్వాసకోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కట్టెల పొయ్యిపై మధ్యాహ్న భోజనాన్ని వడ్డించవద్దని ప్రభుత్వ ఆదేశాలు ఉన్న కూడా ప్రభుత్వం గ్యాస్ అందించినందున కట్టెలతోనే తిప్పలు పడుతూ మహిళలు భోజనాన్ని అందిస్తున్నారు. ఆపై ఆరుబయట వంటలు తయారు చేస్తున్నారు వంట షెడ్లు సౌకర్యం లేనందున ఏజెన్సీ మహిళలు నానా



తంటాలు పడుతున్నారు. ఎక్కువగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో గంటలు తరబడి కట్టెల పొయ్యిపై వండాల్సి వస్తుంది. మండల పరిధిలోని చెన్నూరు, చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి, పేరువంచ, బత్తులపల్లి, ముచ్చవరం, తదితర గ్రామాలలో కట్టెల పొయ్యిలపై వంటలు వడ్డిస్తున్నారు. ఈ విషయమై తహసిల్దార్ బ్రహ్మేశ్వరరావును వివరణ కోరగా తాసిల్దార్ కార్యాలయంలో గ్యాస్ కావాలని దరఖాస్తులు అందిస్తే గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడి గ్యాస్ మంజూరు చేస్తానని పేర్కొన్నారు.

## భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం

**కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త:**



కల్లూరు సబ్ కలెక్టర్ గురువారం సబ్కలెక్టర్ కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలోని భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పెండింగ్ అంశాలు తదితర విషయాలపై అధికారులతో సమీక్షి ంచి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## సుందర్రావు మరణం కుటుంబానికి తీరని లోటు

**కల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పేరువంచ గ్రామం ఎన్టీఆర్ కాలనీలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన తాళ్లూరి సుందర్రావుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ కీసర నిర్మల, కీసర మోహన్రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. గురువారం ఆయన నివాసానికి వెళ్లిన వారు పార్థివ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మృతుడి కుమారుడు, మీడియా మిత్రుడు తాళ్లూరి సుమన్ను ఓదార్చి ధైర్యం చెప్పారు. సుందర్రావు మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సుందర్రావు గ్రామంలో సౌమ్య స్వభావం కలిగిన వ్యక్తిగా అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని, ఆయన మరణ వార్త గ్రామ ప్రజలను విషాదంలో ముంచిందని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొని సుందర్రావుకు నివాళులర్పించారు.

## గురుకుల పాఠశాలలో నిధులు గోల్ మాల్ ఆరోపణలుపై విచారణ

**పెనుబల్లి, జూన్, 25ప్రభాతవార్త:**

రూ 17 లక్షల నిధులు పక్కదారి ? జాయింట్ చెక్ పవర్ కోసం అనుకూల ఉద్యోగి నియామకం తుంగలో తొక్కిన నిబంధనలుపెనుబల్లి, జూన్ 25, ప్రభాతవార్త అడవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో కొద్ది రోజులుగా పిఎం శ్రీ నిధులు గోల్ మాల్ అయినట్టు ఆరోపణలు రావడం, సోషల్ మీడియాలో కూడా విస్తృత ప్రచారం జరగడంతో వాటి ఆధారంగాగురువారం జిల్లాకు సంబంధించి జిల్లా ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ విచారణ ప్రారంభించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో సుమారు 30 లక్షల నిధులు పక్కదారి మళ్లాయని ప్రచారం జరిగుతున్నది. కేంద్రం నుంచి ప్రతి సంవత్సరం 10 లక్షల నిధులు పి.ఎం శ్రీ పథకం ద్వారా అడవిమల్లెల లోని గురుకుల పాఠశాలకు నిధుల విడుదల జరుగుతుంది. 2024, 25 2025,26 సంవత్సరానికి గాను విడుదలైన 20 లక్షల నిధుల్లో అవినీతి జరిగిందని జిల్లా అధికారులకు ఫిర్యాదు వెళ్లింది. ఆరోపణలు ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన అధికారులు విధులు వినియోగానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు సమాచారం. రికార్డుల పరిశీలన అనంతరం విచారణ అధికారులు ముగ్గురు తమ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు సమాచారం. ఏదేమైనా గురుకుల పాఠశాలలో నిధుల వినియోగంపై వస్తున్న ఆరోపణలు ఎంతవరకు నిజం అనేది నిగ్గు తేల్చి వాస్తవాలను సమాజానికి తెలియజేయాలని ప్రజల కోరుతున్నారు.

## పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ సమావేశంను జయప్రదం చేయండి

### ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు

*నేలకొండపల్లి, జూన్ 25 (ప్రభాతవార్త):*

ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు కూసుమంచి లోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం నందు జరగనున్న పాలేరు నియోజకవర్గ స్థాయి



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ స్థాయిలో జరుగనున్న ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల చైర్మన్ లు, డైరెక్టర్ లు, గ్రామ సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పొంగులేటి శ్రీనన్న అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 25 సంవిధాన్ హత్యా దివస్

*నేలకొండపల్లి, జూన్ 25 (ప్రభాతవార్త):*

ఇప్పటి నుండి జూన్ 25వ తేదీని ఎమర్జెన్సీ డే గా కాకుండా, సంవిధాన్ హత్యా దివస్ గా వ్యవహరించాలని కేంద్రం ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఆరోజును ప్రజలు మర్చిపోలేరని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం సముచితంగా ఉందని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ



1975 జూన్ 25వ తేదీన అప్పటి దేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని సొంత ప్రయోజనాల కోసం విధించి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆయన విమర్శించారు. అనేక మంది జాతీయ వాదులను జైళ్లలో పెట్టించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని హత్య చేసిందని ఆయన ఆరోపించారు. ఎమర్జెన్సీ పేరిట ప్రజాస్వామ్యాన్ని చీకటి అధ్యాయంగా మార్చారని ఆయన దుయ్యబట్టారు. ఎమర్జెన్సీ పేరిట ఇందిరాగాంధీ, కాంగ్రెస్ పార్టీ సాగించిన మారణకాండను ప్రస్తుత తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. ఈ దేశ ప్రయోజనాలకు, ప్రజాస్వామ్యానికి భంగం కలిగించిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించి చెప్పాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెపోయిన గోవింద రావు,మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, నాయకులు కొండా హర్షవర్ధన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు, బిజెపి నాయకులు తొగిటి నాగాచారి, ఎలిగేటి వెంకటేష్, జోగుపర్తి నారాయణ, రామారావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా...!

### ప్రజాప్రతినిధులు పట్ల నిరక్ష్యం తగదు

### విద్యుత్ అధికారుల పై సర్పంచ్ ఆగ్రహం

*నేలకొండపల్లి, జూన్ 25 (ప్రభాతవార్త):*

విద్యుత్ శాఖ అధికారులు ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా అని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి ప్రశ్నించారు. మంగాపురంతండాలో విద్యుత్ సమస్యల పై గురువారం గ్రామం నందు విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నర్సరీలో ట్రాన్స్ ఫార్మర్



కోసం నాలుగు నెలల క్రితం డీడీ లు చెల్లించామని చెప్పారు. కానీ, నేటి వరకు ఆసమస్య ను పట్టించుకోలేదన్నారు. గ్రామంలో ఇటీవల విద్యుత్ స్థంబాలు విరిగి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ పనులు చేయటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి, ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని పలుమార్లు ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆమె చెప్పారు. ప్రజాప్రతినిధులు సమస్యలు చెబితే విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజలు, రైతుల ప్రాణాలు పోయే వరకు విద్యుత్ అధికారులు స్పందించరా అని ఆమె ప్రశ్నించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. విద్యుత్ అధికారుల నిర్ల క్ష్యం పై రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం బైక్ యాత్ర

*నేలకొండపల్లి, జూన్ 25 (ప్రభాతవార్త):*

గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్య బైక్ యాత్ర చేస్తున్న సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ గురువారం నేలకొండపల్లికి చేరుకున్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని సూర్యాపేట





జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ జనచైతన్య బైక్ యాత్రను చేపట్టినట్లు చెప్పారు. గంజాయి సేవించటం వలన అనేక నష్టాలు ఉన్నట్లు తెలిపారు. సామాజిక ఆర్థిక, శారీరక ఆరోగ్య నష్టాలు ఉన్నాయని అన్నారు. యువత డ్రగ్స్ మహ్మారిని తరిమికొట్టాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం రాష్ట్ర వ్యాప్త జన చైతన్య యాత్ర ను చేపడుతున్నట్లు తెలిపారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా సమాజం లో మంచి మార్గాల వైపు పయనించాలని ఆయన సూచించారు.

## సర్ తొలి రోజు విజయవంతం,

*నేలకొండపల్లి, జూన్ 25 (ప్రభాతవార్త):*

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఖిసర్ఖి కార్యక్రమం గురువారం తొలిరోజు విజయవంతంగా ముగిసింది. నేలకొండపల్లి మండలం లోని మొత్తం 32 గ్రామ పంచాయతీలలో 59 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో బీఎల్వో లు తొలి రోజు సర్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. 59 మంది బీఎల్ వో లు ఫారాలు పంపిణీ కార్యక్రమంను చేపట్టారు. మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ తో పాటు ఆరుగురు సూపర్వైజర్లు సర్ కార్యక్రమం ను పర్యవేక్షి ంచారు. కొత్తకొత్తూరు గ్రామం నందు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కు ఎన్యూమరేషన్ ఫారం ను బీఎల్వో అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని వివిధ గ్రామాలలో ఇంటింటి సర్ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు ఫారాలు అందించి కార్యక్రమాలను బిఎల్ ఓ లు ప్రారంభించారు.







## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

*కూసుమంచి, జూన్ 25 ( ప్రభాతవార్త ) :*

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని మండల వ్యవసాయ అధికారిని రామదుగు వాణి సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని కూసుమంచి, పాలేరు గ్రామాలలో విత్తనాలు, ఎరువుల



దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారిణి డీలర్లకు పలు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎరువులను గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పి) కంటే అధిక ధరలకు విక్రయించరాదని, డి.ఏ.పి. కాంప్లెక్స్ ఎరువులకు ఇతర ఎరువులు లేదా ఉత్పత్తులను లింక్ చేసి విక్రయించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. దుకాణాలలో ధరల పట్టికలు, నిల్వ వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు ప్రతి కొనుగోలుపై తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు.అదేవిధంగా విక్రయాలు, నిల్వలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, విత్తనాల చట్టాల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని హెచ్చరిస్తూ, ఏ డీలర్ అయినా నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే వారి లైసెన్సును సస్పెండ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి హెచ్చరించారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం..

*కూసుమంచి, జూన్ 25 ( ప్రభాతవార్త ) :*

తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులు దరఖాస్తులను సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఎకరానికి రూ.12,000/ చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుందని పేర్కొన్నారు. 1506 2026 నాటికి పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు లేదా డిజిటల్ సంతకం పూర్తి అయిన రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. అర్హత కలిగిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, బ్యాంకు ఖాతా వివరాలు, దరఖాస్తు ఫారంతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సహాయాన్ని పొందగలరని సూచించారు.

## పెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడీఏయూరియాకు ఇబ్బంది లేదు

*కారేపల్లి: జూన్ 25 (ప్రభాత వార్త)*

సింగరేణి మండలంలోని పెర్టిలైజర్ షాపులను గురువారం వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ తనిఖీ చేశారు. కారేపల్లి, సీతారాంపురం, కోమట్లగూడెం లో సొసైటీ ఫెర్టిలైజర్ సేల్ పాయింట్లు, గోమార్ కేంద్రాన్ని ఏడిఏ తనిఖీ చేసి గొడౌన్ లో స్టాక్, పీవోఎస్ మిషన్, పెర్టిలైజర్ యాప్ లో స్టాక్ లను పరిశీలించారు. స్టాక్ వచ్చిన వెంటనే పీవోఎస్ మిషన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు యూరియాను అందుబాటులో ఉంచటానికి అన్ని సొసైటీ సేల్ పాయింట్లల్లో యూరియా నిల్వ ఉంచటం జరుగుతుందన్నారు. రైతులు వర్షాలు పడి భూమి నానిన తర్వాతనే విత్తనాలు విత్తుకోవాలని కోరారు. గ్రామాలకు వచ్చి విత్తనాలు అమ్మే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రశీదులు పంట చేతికి వచ్చే వరకు దాచి పెట్టుకోవాలని సూచించారు. ఏడీఏ వెంట ఏవో బట్టు అశోక్ కుమార్, ఏఈవో నరేష్, సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి**

**క్రిటికల్ కేర్ భవనం పనులు వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**వైద్య సిబ్బంది బాధితులతో గౌరవప్రదమంగా నడుచుకోవాలి**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

ఖమ్మం వైద్య విభాగం,జూన్ 25(ప్రభాతవార్త)

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై



వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ అధికారులు ఉన్నారు.

# ఐదు అంకెల పుస్తకాలకు.. ఏడుపొచ్చే ధరలు

**కాకతీయ మెటీరియల్స్ పేరిట ఐదవ తరగతికి రూ.7 వేల దోపిడీ..?**

**రాజేష్ బుక్ స్టాల్ రసీదుతో బయటపడిన వ్యాపారం**

**ప్రత్యేక మెటీరియల్ పేరుతో తల్లిదండ్రుల జేబులకు తూట్లు**

**అంతా విద్యాశాఖ కనుసన్నల్లోనే సాగుతోందా..?**

**ప్రభుత్వ పుస్తకాలు సరిపోవా..?**

**ప్రైవేట్ మెటీరియల్ తప్పనిసరి ఎందుకు..?**

ఇల్లందు, ప్రభాతవార్త

ఇల్లందు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాల్ యాజమాన్యాలు కలిసి ప్రత్యేక మెటీరియల్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులపై వేలాది రూపాయల భారం మోపుతున్నాయనే ఆరోపణలు రోజురోజుకు బలపడుతున్నాయి. "ప్రత్యేక మెటీరియల్ అమ్మకాలు జరగడం లేదు" అంటూ విద్యాశాఖ అధికారులు చేస్తున్న ప్రకటనలకు భిన్నంగా, పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న రాజేష్ బుక్ స్టాల్ పేరిట కాకతీయ పాఠశాలకు చెందిన ఐదో తరగతి ప్రత్యేక మెటీరియల్‌ను రూ.7 వేల చెల్లించి కొనుగోలు చేసిన రసీదు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది.

ఒక ఐదో తరగతి విద్యార్థి కోసం మాత్రమే రూ.7 వేల విలువైన మెటీరియల్ కొనుగోలు చేయాల్సి వస్తే, పై తరగతుల విద్యార్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తల్లిదండ్రుల నుంచి వినిపిస్తోంది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్నప్పటికీ, అదనపు మెటీరియల్ కొనుగోలు చేయకపోతే విద్యార్థులు వెనుకబడతారనే భయాన్ని సృష్టిస్తూ ప్రైవేట్ పాఠశాలలు పరోక్ష ఒత్తిడి తెస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి.

నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల పుస్తకాలకే రూ.3 వేలకుపైగా ఖర్చు అవుతుండగా, డ్రెస్సులు, షూస్, టై, బెల్ట్ తదితర ఖర్చులతో కలిపి ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉంటే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తల్లిదండ్రులు ఆవేదన




వ్యక్తం చేస్తున్నారు. పై తరగతుల్లో చదివే విద్యార్థుల విషయంలో ఈ భారం మరింత పెరుగుతోందని చెబుతున్నారు.




**రసీదు ఉన్నా... వ్యాపారం లేదంటారా..?**

ప్రత్యేక మెటీరియల్ అమ్మడం లేదని బుక్ స్టాల్ యాజమాన్యాలు, పాఠశాల నిర్వాహకులు చెబుతుంటే, రాజేష్ బుక్ స్టాల్ పేరిట జారీ అయిన రసీదు మాత్రం భిన్నమైన వాస్తవాన్ని చెబుతోంది. ఈ రసీదు గురించి విద్యాశాఖ, పాఠశాల యాజమాన్యం, బుక్ స్టాల్ నిర్వాహకులు ప్రజలకు సమాధానం చెప్పాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**విద్యాశాఖ తనిఖీలు నామమాత్రమేనా..?**

ప్రత్యేక మెటీరియల్ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు నిర్వహిస్తున్న తనిఖీలు కేవలం తూతూమంత్రంగానే మారిపోయాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలకు వెళ్లి కాసేపు సమావేశాలు నిర్వహించి, అనంతరం "అలాంటి వ్యాపారం ఎక్కడా లేదు" అని ప్రకటించడం వెనుక అసలు కారణం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకాలు సరిపోవని చెప్పకుండానే, ప్రైవేట్ మెటీరియల్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేయించే విధానం ప్రభుత్వ విద్యా వ్యవస్థను అవమానించడమేనని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**కోట్ల రూపాయల వ్యాపారంపై మౌనం ఎందుకు..?**

ఇల్లందు పట్టణంలో ఏటా ప్రత్యేక మెటీరియల్ పేరిట కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోందని ఆరోపణలు ఉన్నప్పటికీ, దీనిపై విద్యాశాఖ నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు అధికారులకు సైతం కమిషన్లు అందుతున్నాయా అనే సందేహాలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేక మెటీరియల్ అవసరం ఏమిటి..? ప్రభుత్వ పుస్తకాలతో విద్యాభ్యాసం సాధ్యం కాదా..? ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాళ్లు కలిసి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే దుకు ఎవరు అనుమతి ఇచ్చారు..? అనే ప్రశ్నల కు అధికారులు సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేక మెటీరియల్ దోపిడీపై జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

**తనిఖీలు చేసి సీజ్ చేస్తాం: ఉమా శంకర్, ఎంఈఓ**

చిన్న తరగతుల పుస్తకాలను కొన్ని బుక్ స్టాల్స్ మెటీరియల్స్ పేరుతో తరగతికి మించిన ధరలతో దోచుకుంటున్నట్లు ఫిర్యాదులు అందాయి. పలు పాఠశాలలకు సంబంధించిన మెటీరియల్స్ ను బుక్స్టాల్ యజమానులు ఇష్టానుసారంగా ధరలు వేస్తూ తల్లిదండ్రులపై పెను భారం మోపుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ విషయమై బుక్ స్టాల్స్ ను తనిఖీ చేసి పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం. అధిక ధరలకు బుక్స్ మెటీరియల్స్ విక్రయిస్తున్నట్లు తేలితే బుక్ స్టాల్ ను సీజ్ చేస్తాము.



# న్యాయం చేయండి..!

**ఖమ్మంలో ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి వినూత్న నిరసన**

**అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



ఖమ్మంలో ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి వినూత్న నిరసన జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి న్యాయం చేయాలంటూ వేడుకోలు 18 ఏళ్ల పాటు ఇండియన్ ఆర్మీలో విశేష సేవలందించి పదవీవిరమణ పొందిన ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన పెగళ్లపాటి సత్యనారాయ తనకు వార సత్వంగా సంక్రమించిన 80 లక్షలు విలువ చేసే 477 గజాల స్థలాన్ని ఖమ్మం నగరానికి చెందిన ఒరియల్టర్ తో డెవలప్ మెంట్ అగ్రిమెంట్ చేసుకున్న ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయ ఒప్పందంలో భాగంగా బాధితునికి పలు చెక్కులను హామీగా ఇచ్చిన రియల్టర్ తీరా రిజిస్ట్రేషన్ తంతు పూర్తిచేసుకుని సదరు జాగాలో అంతస్తుల భవనాన్ని నిర్మించి ఫ్లాట్లను ఇతరులకు విక్రయించేసిన రియల్టర్ విషయం తెలుసుకుని రియల్టర్ తనకు ఇచ్చిన చెక్కులు బ్యాంకులో డిపాజిట్ చేసిన బాధిత ఉద్యోగి రియల్టర్ ఇచ్చిన చెక్కులు బౌన్స్ కావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సత్యనారాయ చెక్కులు బౌన్స్ అయ్యాయని తనకు చెల్లించాల్సిన నగదును చెల్లించాలని లేనిపక్షంలో నిర్మించిన అపార్ట్ మెంట్ లో సరిపడ వాటా చెల్లించాలంటూ రియల్టర్ ను ప్రశ్నించిన బాధితుడు సత్యనారాయ బాధితుడిపై దాడికి పాల్పడిన రియల్టర్ సహా అతని అనుచరులు ఘటనపై పోలీసులకు ఫిర్యాధు చేసిన బాధితుడు సత్యనారాయ దేశ సరిహద్దుల్లో సేవలందించిన తానూ దేశంలోని తన ఆస్తిని కాపాడుకోయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేసిన సత్యనారాయ ఉద్యోగవిరమణ తదనంతరం కుటుంబంతో ప్రశాంత జీవనం గడపాలనుకున్న తన కల్పి రియల్టర్ చిద్రం చేశాడంటూ మనస్తాపం పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థపై తనకింకా నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేసిన సత్యనారాయ సమాజం సైతం తనకు మద్దతునివ్వాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

# క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు జులై 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు**

ఖమ్మం, విద్యా విభాగం జూన్ 25, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(ఎం.పీ.హెచ్.డబ్ల్యూఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2022 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జులై 10 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## కారేపల్లిలో ప్రారంభమైన (ఎస్ఐఆర్సర్) సర్వే ప్రక్రియ

*కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త*

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్సర్) సర్వే ప్రక్రియ మండల వ్యాప్తంగా ప్రారంభమైంది.దీనిలో భాగంగా అర్హులైన ఓటర్ల నమోదు,తప్పుల సవరణ!!!ణఓట్ల తొలగింపు కోసం బూత్ లెవల్ అధికారులు



ఇంటింటి సర్వేను చేపట్టారు.గురువారం సింగరేణి గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించారు.ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశలో బిఎల్వోలు గడప గడపకు తిరుగుతూ ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు.ఈ సందర్భంగా కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ ) మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ నమోదు,సవరణలు,చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను బిఎల్వోలు సేకరిస్తారని,ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫామ్ అందజేస్తారని అన్నారు.అందజేసిన ఫామ్ ను పెన్సిల్ తో వివరాలను నమోదు చేసి మరల బిఎల్ఓ కి అందజేయాలని సూచించారు.ఓటర్ కార్డులో తప్పులు,సవరణలు ఉన్న ఇందులో సరిచేసుకొని అవకాశం ఉంటుందని అన్నారు.అర్హులైన ప్రతి ఓటరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పేదవాడి సొంతింటి కలను సా కారం చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే

**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

*కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:*

పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కిందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం నెమలిపురి, పండితాపురం ,గోవింద్రాల గ్రామాలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య గిరిజన కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు నాణ్యతతో ఇంటిని నిర్మించుకుంటున్నార ని అన్నారు.ప్రతి గ్రామంలో గుడిసెలు, రేకులు ,పెంకుటిల్లు లేకుండా ఇందిరమ్మ గృహాలు నిర్మించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.అనతి కాలంలోనే అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శాసనసభ్యులు కోరం కనకయ్య ద్వారా మంజూరు అవుతాయని, పేదలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, సర్పంచులు భూక్య బలరాం నాయక్, ధారావత్ అనురాధ, బానోత్ కమలా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, మండలకాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు, ఉప సర్పంచ్ ఆలోత్ శివ తార, మాజీ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, కిన్నెర నాగయ్య, నాయకులు తోటకూరి భద్రయ్య,మాజీ సర్పంచ్ భూక్య మోహన్,బీసీ నాయకులు చామంతుల విశ్వనాథం,లక్కు నాయక్, బాను నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు చింటూ నాయక్, లావుడియా వినోద్, మధ్యాహ్నపు రమేష్, వస్రం నాయక్, బద్రు నాయక్, పారిష్ నాయక్, సురేష్, ఆయా గ్రామాల నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## సరైన ఆధారాలు లేకుండా ఏ ఒక్క ఓటు తీయొద్దు

**కామేపల్లి తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు**

*కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:*

సరైన ఆధారాలు లేకుండా ఏ ఒక్క ఓటు ను తీయొద్దని కామేపల్లి తాసిల్దార్ కెవి శ్రీ నివాసరావు కోరారు.కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, గోవింద్రాల, గరిడేపల్లి, పొన్నెకల్లు, కొత్త లింగాల గ్రామాల్లో గురువారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ను పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడికి ఫారమ్ 6 అందజేసి కొత్త ఓటరుగా నమోదు చేయించాలని కోరారు.నివాసం మారిన వారికి ఫారమ్ 8 ద్వారా ఓటు బదిలీ చేయాలన్నారు. ఎవరైనా ఓటరు మరణించినా లేదా ఇల్లు మారినా.. స్థానికుల వాంగ్మూలాలు, సరైన ఆధారాలు లేకుండా ఏ ఒక్కరి ఓటును తొలగించరాదని,ఓటర్ల సవరణలో నిష్పాక్షి కతను తప్పక పాటించాలని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులకు బి ఎల్ వో లు స్వయంగా దగ్గరుండి ఫారమ్ లు నింపడంలో పూర్తి సహకారం అందించాలని అన్నారు.ఇప్పటికే ఓటు ఉన్న వారు ఈ దశలో ఎలాంటి సహాయక పత్రాలు ఇవ్వాల్సి న అవసరం లేదని, ప్రస్తుత జాబితాను 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేసి, వివరాలు ధృవీకరించి ఓటరు సంతకం తీసుకుంటే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఓటరును గుర్తించి వారి వివరాలను నమోదు చేయాలన్నారు.ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జులై 24 వరకు నిర్వహించే హౌస్ టు హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని అన్నారు.కార్యక్రమ నిర్వహణ, ఫారమ్ ల పంపిణీ, సేకరణ విధానాలపై సంబంధిత అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.బి ఎల్ వో లు ఎన్నికల సంఘానికి క్షేత్రస్థాయి ప్రతినిధులుగా వ్యవహరిస్తారని, వారి పని తీరుపైనే ఈ కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విజయభాస్కర్, బి ఎల్ వో లు, జీపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, రాజకీయ పక్షా ల నాయకులు,



స్థానిక కొణిజర్ల మండల తాహశీల్దార్ నారపోగు అరుణ, సిబ్బంది ఉన్నారు.

## సర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.. అదనపు కలెక్టర్ శ్రీజ

*కొణిజర్ల జూన్ 25ప్రభాత వార్త :*

దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం రాష్ట్రస్థాయిలో గురువారం నుండి బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమ పర్యవేక్షణలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ మండల పరిధిలో పల్లిపాడు గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఓటర్ జాబితా, సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి, బిఎల్ఓ లతో మాట్లాడి, ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో



## ఘనంగా సమరయోధులు నారాయణగుప్త జయంతి

**– మధిర గాంధీకి సముచిత స్థానం కల్పించాలని ఆర్యవైశ్యుల విన్నపం**

**మధిర జూన్ 23 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధులు మధిర ప్రాంతంలో మధిర గాంధీగా పిలువబడిన మిరియాల నారాయణ గుప్తా 133 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం నాయకులు వర్తక వ్యాపార వర్గాలకు చెందిన ప్రముఖులు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో మధిర ప్రాంతంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమ పోరాటాన్ని ముందుకు నడపడంతోపాటు బ్రిటిష్ వారికి ముచ్చెమటలు కట్టించడంలో సర్దార్ జమలాపురం కేశవరావు తో పాటు ఈయన నిర్వహించిన పాత్ర అనిర్వచనమైనదని అన్నారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి మధిర ప్రాంతానికి చరిత్రలో చిరస్థాయిని నిలిపిన ఘనత నారాయణ గుప్తదేనని పేర్కొన్నారు.చరిత్రలో మధిర ప్రాంతానికి గుర్తింపుని తీసుకురావడంతో పాటు వీరు నిర్వహించిన నిస్వార్ధమైన దేశభక్తి స్ఫూర్తికి గౌరవాన్ని కల్పించే దిశగా భావితరాలకు వీడి త్యాగాలను స్ఫూర్తిని గుర్తుంచుకునే విధంగా పట్టణంలో ఈ ప్రాంత సమరయోధులలో ముఖ్యుల విగ్రహాలను ప్రధాన కూడలలో ఏర్పాటు చేయడంతో పాటు సముచిత గుర్తింపు లభించేలా ప్రభుత్వం కృషి చేయాలని రాజకీయాలకతీతంగా మహా నాయకుల ను గుర్తించే ప్రక్రియకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ చూపాలని సందర్భంగా నాయకులు వర్తక వ్యాపార వర్గాల ప్రముఖులు కోరారు.కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు మాధవరపు నాగేశ్వరరావు సత్యనారాయణ మూర్తి, జగన్మోహనరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, కేతే పల్లిసతీష్, పెరుమాళ్ళ సత్యనారాయణ, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సూరంశెట్టి కిషోర్, కోనా ధని కుమార్, పాటిబండ్ల సత్యంబాబు, రంగా హనుమంతరావు, బెజవాడ రవి, శీలం నరసింహారావు,రంగా శ్రీనివాసరావు,



పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, అద్దంకి రవికుమార్, కరివేద సుధాకర్ , రమణా నాయక్, బెజ్జం రాజు, ధారా నాగార్జున, బొల్లెద్దు విజయ్ కుమారి, దోర్నాల సునీల్ , ములకలపల్లి వినయ్ , వంకాయలపాటి బాబు, కోట దేవిడ్ , దోర్నాల మురళీకృష్ణ, టీవీ రెడ్డి, తోట సాయి, బండారు నరసింహారావు, యన్నం కోటేశ్వరరావు, మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.